RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 360 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19 బుధవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఉక్రెయిన్ యుద్ధ ముగింపుకు

## ట్రంప్ పుతిన్ కీలక చర్చలు

వాషింగ్టన్/నగరనిజం: ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత పరిష్కారం కనుగొనడానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కీలక చర్చలు జరిపారు. తూర్పు సమయం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ ఫోన్ కాల్ దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. తూర్పు యూరోపియన్ సంఘర్షణలో కాల్పుల విరమణ సాధించేందుకు మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. వైట్ హౌస్ ప్రకటన ప్రకారం, చర్చలు సానుకూలంగా జరిగాయి. ఉక్రెయిన్ విద్యుత్ ప్లాంట్లపై దాడులు ఇకపై చేయబోమని పుతిన్ హామీ ఇచ్చినప్పటికీ, పూర్తిస్థాయి కాల్పుల విరమణకు మాత్రం ఇంకా అంగీకారం తెలపలేదు. అయితే, ఉక్రెయిన్‌కు విదేశీ సాయం నిలిపివేస్తే తాను ఆ విషయాన్ని పరిగణిస్తానని పుతిన్ సూచించారు. ఇదే సమయంలో, రష్యా ఆక్రమించిన ఉక్రెయిన్ ప్రాంతాల భవిష్యత్తుపై చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ట్రంప్ వెల్లడించారు. ఇప్పటికే మాస్కో-వాషింగ్టన్ మధ్య కొన్ని ఆస్తుల విభజనపై చర్చలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ పరిణామంపై యూరోపియన్ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇక, ఉక్రెయిన్ 30 రోజుల పాటు యుద్ధాన్ని తాత్కాలికంగా నిలిపివేసి, రష్యాతో చర్చలకు అంగీకరించింది. అయితే, మాస్కో నిర్దిష్ట షరతులతో ముందుకు వస్తోంది. "రష్యా నిజంగా శాంతికి సిద్ధంగా ఉందో లేదో ఇప్పుడే తెలుస్తుంది" అని



ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిగా పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో నాటో శాంతి పరిరక్షక దళాలను మోహరించడాన్ని తాము ఎప్పటికీ అంగీకరించబోమని పుతిన్ స్పష్టం చేశారు. యుద్ధానికి నాటో సాయమే కారణమని మాస్కో వాదిస్తోంది. ఇదిలా ఉండగా, తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్, రష్యాతో చర్చలు క్లిష్టమైన దశకు చేరుకున్నాయని, కొన్ని అంశాలపై ఒప్పందం కుదిరినా, ఇంకా పరిష్కరించాల్సిన విషయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చర్చలు ఉక్రెయిన్ యుద్ధ ముగింపుకు ఏ మేరకు దోహదపడతాయన్నది ఆసక్తికరంగా మారింది.

## నేడు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2025-26

## రూ.3.05 లక్షల కోట్లతో ప్రతిపాదనలు

హైదరాబాద్ /నగరనిజం : తెలంగాణ ప్రభుత్వం నేడు శాసనసభలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంపూర్ణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో, మంత్రి శ్రీధర్‌బాబు శాసనమండలిలో బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఈసారి రాష్ట్ర బడ్జెట్ రూ. 3.05 లక్షల కోట్లుగా ఉండనుందని సమాచారం. గత ఆర్థిక సంవత్సరంలో (2024-25) రూ. 2.91 లక్షల కోట్లు ప్రతిపాదించగా, తాజా బడ్జెట్ దాదాపు 5 శాతం అధికంగా ఉండనుంది. దేశవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం కొనసాగుతున్నప్పటికీ, రాష్ట్ర ఆదాయ వనరులు, పన్నుల వసూళ్లు, రుణ సేకరణ అవకాశాలను పరిగణనలోకి తీసుకుని వాస్తవిక బడ్జెట్‌ను రూపొందించినట్టు తెలుస్తోంది.

### కీలక రంగాలకు ప్రాధాన్యం

ప్రభుత్వం ఈసారి కూడా వ్యవసాయం, వైద్యం, సాగునీరు, విద్య, గ్రామీణాభివృద్ధి వంటి రంగాలకు పెద్దపీట వేయనున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా, నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యం ఇవ్వనుంది. అభివృద్ధి, సంక్షేమం సమన్వయంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేలా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుంటోందని ఆర్థిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, రాష్ట్ర



మంత్రివర్గం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశమై బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

## అంతరిక్షం నుంచి భూమికి సురక్షితంగా చేరుకున్న సునీతా విలియమ్స్, విల్మోర్

ఫ్లోరిడా: భారతీయ మూలాలైన వ్యోమగామి సునీతా విలియమ్స్ సహా నలుగురు వ్యోమగాములు అంతరిక్షం నుంచి భూమికి సురక్షితంగా చేరుకున్నారు. క్రూ డ్రాగన్ వ్యోమనౌక వీరిని ఫ్లోరిడా తీరంలో సముద్రజలాల్లో విజయవంతంగా దిగజేసింది. సునీతా విలియమ్స్, బ్యారీ విల్మోర్ తో పాటు నిక్ మేక్, గోర్బునోవ్ కలిపి నలుగురు వ్యోమగాములు 17 గంటల ప్రయాణం అనంతరం భూమిపైకి చేరుకున్నారు. ఈ వ్యోమనౌక బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు సముద్రంలో దిగింది. వ్యోమనౌకను నాసా సహాయ బృందాలు బయటకు తీసుకువచ్చాయి. భద్రతా పరీక్షల అనంతరం వ్యోమనౌక తలుపులు తెరిచి, వ్యోమగాములను బయటికి తీసుకువచ్చారు.

### 288 రోజుల తర్వాత భూమికి చేరుకున్న సునీతా విలియమ్స్

సునీతా విలియమ్స్ 9 నెలల అనంతరం భూమికి తిరిగొచ్చారు. భూమిని చేరుకున్న తర్వాత ఆమె సహా ఇతర వ్యోమగాములు నవ్వుతూ చేతులు ఊపి హాయ్ చెప్పారు. ఇది సునీత మూడో



అంతరిక్ష యాత్ర. 2006, 2012లోనూ ఆమె విజయవంతంగా అంతరిక్ష యాత్ర పూర్తి చేశారు.

2024 జూన్ 5న సునీత, విల్మోర్ స్టార్ లైనర్ వ్యోమనౌకలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కు వెళ్లారు. వారానికి తిరిగి రావాల్సి ఉన్నప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల 288 రోజులు అంతరిక్షంలోనే ఉండిపోయారు. చివరకు, వారు భూమికి తిరిగి రావడం అంతరిక్ష పరిశోధన రంగంలో మరో ఘట్టంగా నిలిచింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రధాన నిందితుల అరెస్టుకు మార్గం సుగమం

హైదరాబాద్ /నగరనిజం: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితులుగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌ను భారత్‌కు రప్పించేందుకు మార్గం సుగమమైంది. వీరిద్దరిపై ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయినట్లు సమాచారం. ఈ నోటీసుల ఆధారంగా సీబీఐ ద్వారా తెలంగాణ సీఐడీకి సమాచారం అందింది. నిందితులను వీలైనంత త్వరగా భారత్‌కు రప్పించేందుకు హైదరాబాద్ పోలీసులు కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖతో సంప్రదింపులు చేపట్టారు. అమెరికాలో నిందితుల ఆచూకీ లభించిన వెంటనే ప్రొవిజనల్ అరెస్ట్ చేసే అవకాశం ఉందని డీహెచ్ఎస్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోం సెక్యూరిటీ) అధికారులు వెల్లడించారు. అనంతరం డిపోర్టేషన్




ప్రక్రియ ద్వారా నిందితులను భారత్‌కు తరలించే అవకాశముందని తెలంగాణ పోలీసులు తెలిపారు.

## అంతరిక్ష యాత్ర విజయవంతం భూమికి తిరిగి వచ్చిన సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్

### సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చిరంజీవి ప్రశంసలు

తొమ్మిది నెలల అనంతరం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సహా మరో ఇద్దరు వ్యోమగాములు భూమికి సురక్షితంగా చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు వీరు స్పేస్‌ఎక్స్ డ్రాగన్ కాప్సూల్‌లో భూమిపై ల్యాండ్ అయ్యారు. విజయవంతంగా భూమికి చేరడంతో శాస్త్రవేత్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### నాసా అధికారిక ప్రకటన

నాసా ప్రకారం, అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయిన డ్రాగన్ కాప్సూల్ ల్యాండింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాలేదు. ల్యాండింగ్ అనంతరం సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సహా మిగిలిన వ్యోమగాములు ఆరోగ్యంగా ఉన్నారని నాసా వెల్లడించింది. ప్రస్తుతం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. భూమి వాతావరణానికి, గరవిటీకి అలవాటు చేసేందుకు వారికి కొన్ని రోజులు సమయం పట్టే అవకాశముంది.

### సునీతా ఆరోగ్య పరిస్థితి

అంతరిక్షంలో తొమ్మిది నెలల పాటు గడిపిన కారణంగా సునీతా విలియమ్స్ కాలి పాదాలు చాలా మెత్తబడిపోయాయని, ప్రస్తుతం నడవలేని పరిస్థితిలో ఉన్నారని వైద్యులు తెలిపారు. భూమి వాతావరణానికి పూర్తిగా అలవాటు పడటానికి కొంత సమయం పడుతుందని సూచించారు.

### సోషల్ మీడియాలో హర్షధ్వానాలు %-% చిరంజీవి ప్రశంసలు



వ్యోమగాముల విజయాన్ని సోషల్ మీడియాలో వినూత్నంగా జరుపుకుంటున్నారు. నెటిజన్లు, శాస్త్రవేత్తలు, ప్రముఖులు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు చిరంజీవి కూడా స్పందించారు. "పుడమికి తిరిగి స్వాగతం! ఇది నిజంగా ఒక చారిత్రక ఘట్టం. 8 రోజుల్లో తిరిగి రావాలని వెళ్లిన మీరు 286 రోజుల తర్వాత భూమికి చేరుకున్నారు. ఆశ్చర్యపోయే రీతిలో 4577 సార్లు భూమి చుట్టూ తిరిగారు. మీ ప్రయాణం ఒక థ్రిల్లర్ అడ్వెంచర్ మూవీని తలపిస్తోంది. ఇది గొప్ప సాహసం. నిజమైన బ్లాక్‌బస్టర్!" అంటూ చిరు తన సోషల్ మీడియా ద్వారా అభిప్రాయపడ్డారు. వ్యోమగాముల విజయంతో అమెరికా అంతరిక్ష సంస్థ నాసా, స్పేస్‌ఎక్స్ సంస్థల శాస్త్రవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మిషన్ విజయం భవిష్యత్ అంతరిక్ష పరిశోధనలకు మరిన్ని అవకాశాలు తెరుస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## దేశవ్యాప్తంగా 45% ఎమ్మెల్యేలు క్రిమినల్ కేసుల్లో... ఏపీ అగ్రస్థానంలో

దేశంలోని శాసనసభ్యుల్లో దాదాపు 45 శాతం మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నట్లు తాజా నివేదిక వెల్లడించింది. 'ది అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం, 4,123 మంది ఎమ్మెల్యేలలో 4,092 మంది ఎన్నికల అఫిడవిట్లను విశ్లేషించగా, వారిలో సగానికి పైగా నేరారోపణలు ఉన్నట్లు వెల్లడైంది.

### ఏపీ టాప్‌లో

క్రిమినల్ కేసులు ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 79 శాతం అంటే 138 మంది ఎమ్మెల్యేలు నేరారోపణలను ఎదుర్కొంటున్నారు. రెండో స్థానంలో కేరళ, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో 69 శాతం మంది ఎమ్మెల్యేలు క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. బీహార్ (66%), మహారాష్ట్ర (65%), తమిళనాడు (59%) రాష్ట్రాల్లోనూ అధిక సంఖ్యలో శాసనసభ్యులపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

### తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు

దేశవ్యాప్తంగా 29 శాతం మంది ఎమ్మెల్యేలు హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన కేసులను ఎదుర్కొంటున్నారు. ఈ జాబితాలోనూ ఏపీ అగ్రస్థానంలో ఉంది. రాష్ట్రంలో 56 శాతం మంది (98 మంది) ఎమ్మెల్యేలు తీవ్రమైన నేరారోపణలను ఎదుర్కొంటున్నారు. తెలంగాణలో 50 శాతం, బీహార్‌లో 49 శాతం మంది ఎమ్మెల్యేలపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.

### మహిళలపై నేరారోపణలు

దేశవ్యాప్తంగా 127 మంది ఎమ్మెల్యేలు మహిళలపై నేరాలకు సంబంధించి కేసులను ఎదుర్కొంటున్నారు. వీరిలో 13 మంది అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అదనంగా, 54 మంది ఎమ్మెల్యేలపై హత్య కేసులు, 226 మంది ఎమ్మెల్యేలపై హత్యాయత్నం కేసులు ఉన్నాయి.

### ఎమ్మెల్యేల ఆస్తులు

ఏడీఆర్ నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా ఎమ్మెల్యేల సగటు ఆస్తుల విలువ 17.92 కోట్లు కాగా, క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల సగటు ఆస్తుల విలువ ?20.97 కోట్లు అని వెల్లడైంది. ఈ నివేదిక రాజకీయ వ్యవస్థలో నేరస్థాయిని అద్దం పట్టేలా ఉంది. ప్రజాస్వామ్యంలో శుద్ధి మార్గాలను కనుగొనడం సమాజ బాధ్యతగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### పార్టీల వారీగా పరిస్థితి

- టీడీపీ: 135 మంది ఎమ్మెల్యేలలో 115 మంది క్రిమినల్ కేసులు ఎదుర్కొంటుండగా, 82 మందిపై తీవ్రమైన కేసులున్నాయి.
- డీఎంకే: 98 మంది (74%) ఎమ్మెల్యేలు నేరారోపణలు ఎదుర్కొంటుండగా, 42 మంది మీద తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి.
- తృణమూల్ కాంగ్రెస్: 230 మంది ఎమ్మెల్యేలలో 95 మందిపై క్రిమినల్ కేసులుండగా, 78 మంది తీవ్ర కేసులను ఎదుర్కొంటున్నారు.
- బీజేపీ: 1,653 మంది ఎమ్మెల్యేలలో 638 మంది (39%) మీద క్రిమినల్ కేసులుండగా, 436 మంది మీద తీవ్రమైన కేసులున్నాయి.
- కాంగ్రెస్: 646 మంది ఎమ్మెల్యేలలో 339 మందిపై క్రిమినల్ కేసులుండగా, 194 మంది మీద తీవ్ర నేరారోపణలు ఉన్నాయి.
- ఆమ్ ఆద్మీ పార్టీ 123 మంది ఎమ్మెల్యేలలో 69 మంది మీద క్రిమినల్ కేసులు ఉండగా, 35 మంది మీద తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి



● కోటకొండ,గార్లపాడు గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయాలి

నారాయణపేట,మార్చి 18,( నగర నిజం ):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గుమ్మడి నరసయ్య మాజీ ఎమ్మెల్యే కోటకొండ, గార్లపాడు గ్రామాలను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి రాము. పార్టీ టౌన్ కార్యదర్శి . కాశీనాథ్ జిల్లా నాయకులు యాదగిరి హాజీ లు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



**నారాయణపేట, మార్చి 18, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామానికి చెందిన తీలేరు శాంతమ్మ వయస్సు 40 సంవత్సరాలు ఉంటాయి. సోమవారం నాడు ఉదయము నుండి కనబడుటలేదు. ప్రస్తుతము ఈమెకు మతిస్థిమితం సక్రమంగా లేదని అక్క లింగమ్మ మరికల్ లో రోదిస్తూ తెలిపారు. చూసినవారు ఫోన్ నెంబర్ 8125109363 కు సమాచారం అందించగలరని అక్క లింగమ్మ కోరారు.**

# బి.సి.ల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ ప్రభుత్వం



నారాయణపేట,మార్చి 18, ( నగర నిజం ):తెలంగాణ అసెంబ్లీలో బి. సి. బిల్ ప్రవేశపెట్టడం చాలా అభినందనీయమనీ మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలిమోని రామకృష్ణ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మరికెల్లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ 42% రిజర్వేషన్ అమలుతో బి.సి.ల అభివృద్ధికి ముందడుగు వేసింది.బి. సి.లకు భరోసా కల్పించిన సి.యం.రేవంత్ రెడ్డి గారికి మరియు బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి,నారాయణ పేట నియోజక వర్గ శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి , మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి మరికల్ మండల ముదిరాజ్ సంఘం తరపునుండీ ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

# విద్యార్థులు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ



నారాయణపేట,మార్చి 18,( నగరనిజం ): నారాయణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వైద్యులు డాక్టర్ బి శ్రీనివాసులు మరియు డాక్టర్ శృతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ప్రత్యేకంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ. పౌష్టికాహారం తో పాటు ఆరోగ్య నియమాలు పాటిస్తూ ప్రతి విద్యార్థి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (మొబైల హెల్త్ టీం )ఆధ్వర్యంలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినారు 7 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపించడం జరిగింది మాధవి అంజలి లావణ్య నందిని అఖిల అనూష చందు ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య బృందము ఫార్మసిస్ట్ అబ్దుల్ ముజీఫ్ , ఏఎన్ఎం అనంతలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి భారతి హెచ్ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్‌కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

● బెంట్టింగ్ లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది

● మోసపూరిత ప్రకటనలు, నమ్మి సందేశాలు ఇతర వివరాలు పంపవద్దు

● పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్




నారాయణపేట,మార్చి 18, ( నగర నిజం ):యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు, ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు, బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నారాయణపేట మార్చి 18, ( నగర నిజం): నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోతున్న రైతులకు 2013చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని ఎఐకెఎస్ జాతీయ నాయకులు మాజీఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. భూసంరక్షణ కమిటి ఆద్వర్యంలో ఎస్ ఆర్ గార్డన్ లో జి. వెంకట్రామారెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సు కు ముఖ్యఅతిథి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోతున్న రైతులకు నోటిస్ లు ఇవ్వకుండానే దౌర్జన్యంగా పోలిస్ లను పెట్టి భూసేకరణ చేయడం సరైంది కాదన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గం, సొంతజిల్లా వాసిఅయినందున రైతులు మాకు న్యాయం జరుగుతుందని ఆశగా ఉన్నారు.ప్రభుత్వం రైతుల కడుపుకొడ్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.రైతు ఒకసారి భూమి కోల్పోతే వారికుటుంబం దేనిపై ఆధారపడి బతకాలో అర్థం కాక దిక్కుతోచని పరిస్థితుల్లో కి నెట్టబడుతుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే రైతులతో చర్చించి భూమికి బదులు భూమి ఇవ్వాలి లేదా న్యాయమైన పరిహారం 2013చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ రేట్ కు మూడింతలు కలిపి ఇవ్వాలని డిమాండ్ చేసారు. రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం సేకరిస్తున్న భూములకు ఒకోప్రాంతంలో ఒక్కో రేటు ఇస్తుందన్నారు, హైద్రాబాద్ చుట్టూ త్రిబుల్ ఆర్ రోడ్డు విస్తరణలో ఎకరానికి కోటి రూపాయలు ఇవ్వడానికి ముందుకొచ్చింది కానీ మన దగ్గర వచ్చేకాడికి ఎంత ఇస్తే అంత తీసుకోవాలని బయపెట్టి తీసుకోవాలనిచూస్తుంది , రైతులు భయ పడాల్సిన అవసరం లేదన్నారు భూములు కోల్పోతున్న రైతాంగానికి ఎర్రజండా అండగా ఉంటుందన్నారు మీకు న్యాయం జరిగే వరకు మీ వెంట మీముంటామన్నారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య, మచ్చందర్, రాజు,కేశవ్ గౌడ్, నారాయణ, సాయికుమార్, నర్షిములు గౌడ్, లక్ష్మికాంత్,అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడికి కృత్రిమ కాలు అందజేత



హయత్ నగర్/నగర నిజం : హయత్‌నగర్‌లోని శ్రీ భవాని దివ్యాంగుల సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలను అందించే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కే.ఎల్. మహేందర్ నగర్, అనోజ్‌గూడ వికలాంగుల కాలనీలో నివసించే జాంగిర్ భాయ్‌కు కృత్రిమ కాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎర్ర హరిబాబు పాల్గొన్నారు. అలాగే, శ్రీ భవాని దివ్యాంగుల సేవా ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ కందికంటి వెంకన్న, ఇతర ప్రముఖులు హాజరై సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# మునుగోడులో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



మునుగోడు / నగర నిజం : మునుగోడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ జరిగింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గెస్ట్ హౌస్ వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా 5 మంది లబ్దిదారులకు మొత్తం రూ.1,59,000 విలువైన చెక్కులను అందజేశారు. లబ్దిదారులు:ఏ. మధుసూదన్ (తండ్రి లక్ష్మీనారాయణ, చండూరు) రూ.9,000 ఎం. సరిత (కేరాఫ్, గౌతమ్, చండూరు) రూ.28,000అమృత చారి (తండ్రి బ్రహ్మయ్య) %-% రూ.22,000చిట్టిమల్ల భిక్షమయ్య (తండ్రి బక్కయ్య, చండూరు) రూ.60,000కారింగు ఈశ్వరమ్మ (భర్త శేఖర్, చండూరు) రూ.40,000ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేష్, కోడి శ్రీనివాసులు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు,సంకోజు బ్రాహ్మం, గండూరి జనార్ధన్, భూతరాజు దశరథ, బెల్లంకొండ శేఖర్, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయండి - శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణరావు

● బీఎంఎస్ ఆటో అండ్ టాక్సీ అధ్యక్షుడు చింతల నందకిషోర్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ సదస్సు

● చింతల నందకిషోర్ ఆధ్వర్యంలో 50 మంది క్యాబ్ డ్రైవర్స్ కు కాకీ యూనిఫామ్ దుస్తులు పంపిణీ







రాజేంద్రనగర్, మార్చి 18(నగరనిజం ప్రతినిధి):ప్రమాద రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణరావు పిలుపునిచ్చారు. మరోవైపు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి తీరాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వైఎన్ఆర్ గార్డెన్ వేదికగా బీఎంఎస్ ఆటో మరియు టాక్సీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్, బిఎమ్ఎస్ ఈకో స్టాండ్ శంషాబాద్ అధ్యక్షుడు జగదీష్, ఉపాధ్యక్షుడు సయ్యద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏసీపి నాగభూషణరావు.... రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యం లో ప్రమాద రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ పోలీసులతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ఆటోలు, క్యాబ్లలో ఎక్కే ప్యాసింజర్ల ను ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా వారి గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. శంషాబాద్ మీదుగా గల హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విమానాశ్రయానికి వెళ్లే ప్రధాన మార్గం కావడంతో రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేయరాదని ఏసీపీ నాగభూషణరావు సూచించారు. మరో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినా, మైనర్లు వాహనాలు నడిపినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

● డ్రైవర్లు కాకి యూనిఫామ్ ధరించాలి- చింతల నందకిషోర్

శంషాబాద్ లో క్యాబ్ లు ఆటోల తో పాటు ఇతర వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా కాకి యూనిఫామ్ ధరించాలని బీఎంఎస్ ఆటో మరియు టాక్సీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని డ్రైవర్లకు సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణరావు,సీఐ రాజు చేతుల మీదుగా 50 మంది క్యాబ్ డ్రైవర్లకు కాకి యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు చింతల నందకిషోర్. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవి, శ్రీను, నరేందర్ చారి, శివ, మల్లేష్ తోపాటు క్యాబ్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు పాఠశాల పేరును జిల్లా స్థాయిలో తేవాలి

● జిల్లా పరిషత్ చిన్నపొర్ల ప్రధానోపాధ్యాయులు రామచంద్ర చారి



నారాయణపేట,మార్చి 18,( నగర నిజం): పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి చిన్న పొట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరును జిల్లా స్థాయిలో తీసుకురావాలని జిహెచ్ఎం రామచంద్ర చారి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లాలోని చిన్న పొరల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు ఉత్తీర్ణత శాతాన్ని సాధించి జిల్లాస్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కంచె నరేందర్, సత్యనారాయణ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు చరితాత్మకం,భవిష్యత్ తరాలకు వెన్నముకలాంటిది

● బడుగు బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

● సీఎం రేవంత్ రెడ్డికి,దేవరకద్ర ఎమ్మెల్యే జీయంఆర్ కు ధన్యవాదాలు తెల్పిన మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్



మార్చు 18,(నగరనిజం ప్రతినిధి)బీసీల ఆత్మగౌరవనికి ప్రతీక అట్టడుగు వర్గాల్లో ఉన్నవారిని చైతన్యం చేస్తూ అందరికీ సమాన అవకాశాలు దక్కాలని తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.అనంతరం అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం తెలపడం జరిగింది.ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి మండలి సభ్యులకు మరియు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్,రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి,దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకుడు కోన రాజశేఖర్,ఈ సందర్భంగా మంగళవారం కోన రాజశేఖర్ మాట్లాడుతూ ఈ బీసీ బిల్లు చారిత్రాత్మకం భవిష్యత్ తరాలకు వెన్నుముక్కలాంటిది.బీసీలకు అండదండ బహుజనుల గుండెల నిండా ఆనందాన్ని నింపే చారిత్రాత్మక బీసీ బిల్లకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెల్పడం పట్ల వర్షం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ కార్యకర్తల వంటావార్పు

● పేటలో ధర్నా,నిరసన

● వెట్టి చాకిరి చేస్తున్న కనీస వేతనం అమలు చేయరా....

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నారాయణపేట, మార్చి 18,( నగర నిజం ):అంగన్వాడీలు వెట్టిచాకిరి చేస్తున్న కనీస వేతనం అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు .మంగళవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రం లో మున్సిపల్ పార్క్ దగ్గర రెండో రోజు కొనసాగిన అంగన్వాడీల వంట వార్పు కార్యక్రమం కు ఆయన హాజరై మద్దతుగా మాట్లాడారు. పసిపిల్లలకు గర్భిణి బాలింతలకు ఎన్నో సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీస అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. పీఎం శ్రీ,నూతన విద్యా విధానం మోడల్ కేంద్రాలంటూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని దీనిని అంగన్వాడీలు ఐక్యంగా ఎదురుకోవాలని పిలుపునిచ్చారు. నూతన విద్యా విధానంతో పేదలకు విద్య దూరమవుతుందని కార్పొరేట్ శక్తులకు వ్యాపారంగా మారుతుందని విద్యలో కాసాయికరణ పెరిగి మతోన్మాద విధానా నెలవుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు .గ్రాటివిటీ అమలు చేయాలని పర్మినెంట్ చేయాలని కోర్టులు తీర్పులు ఇచ్చినప్పటికిని వాటిని అమలు చేసేందుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం దారుణమని విమర్శించారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 18000 కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయంలో అంగన్వాడి పోరాటాల పైన తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించిన గుర్రాలతో తొక్కించిన తమ పోరాటాన్ని అంగన్వాడీలు వదలలేదని తమ కోరికలను సాధించుకున్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరి 13 నెలలు గడుస్తున్న అంగన్వాడికి ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం అంగన్వాడీలను మోసం చేయడమేనని విమర్శించారు.మినీ అంగన్‌వాడీ టీచర్ల 10 బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. మంత్రి సీతక్క హామీ మేరకు అంగన్వాడి టీచర్ కు పదవీ విరమణ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు హెల్పార్కు లక్ష రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు అంతకుముందు సిఐటియు నాయకులు అంగన్వాడి యూనియన్ నాయకులు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు జిల్లాఅధ్యక్షులు వెంకట్రామిరెడ్డి ,జిల్లా కార్యదర్శి బాల్ రామ్ , అంగన్వాడి యూనియన్ నాయకులు పుష్ప రాధమ్మ నారాయణమ్మ ప్రసంగించారు.బడ్జెట్ సమావేశంలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు 18 వేలు కనీసవేతనం నిర్ణయించి అమలుచేయాలని .ఆన్‌లైన్ పనులతో మానసిక ఒతిడి పెరుగుతున్నదన్నారు.ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ధర్నా శిభిరం దగ్గరకు వచ్చిన తహశీల్దార అమరేందర్ కృష్ణకు వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం అందజేసారు .కళావతి ,చంద్రకళ, రమాదేవి సత్యమ్మ ,బుగ్గమ్మ,విజయలక్ష్మి, పద్మ, తదితరులతోపాటు 800 మంది అంగన్వాడీ టీచర్లు హెల్పార్లు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన కార్మికుడు చున్ను మియా వీడ్కోలు



హైదరాబాద్ మార్చి 18 (నగరనిజం న్యూస్ )మూసాపేట్ గుడ్స్ షెడ్ రోడ్ లోని సాయి సేవ హమాలీ సంఘ్ లో పదవి విరమణ పొందిన కార్మికుడు చున్ను మియా గారి వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కాస నర్సింహా యాదవ్ అలాగే ఇటీవల నూతనంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నియమతులైన కాస నర్సింహా యాదవ్ సాయి సేవ సంఘ్ తరపున కార్మిక నాయకులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో కార్మిక నాయకులు రాజు,శేషు, అరుణ్, బాబా, యాదగిరి, వీరేశం, హుస్సేన్, మల్లప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి.

# హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఘనంగా పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



మొయినాబాద్ మార్చ్ 18( నగర నిజం) విద్యార్థులు జరగనున్న పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు ఫేర్వేల్ పార్టీ సమావేశాన్ని 9వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పేర్వల్ పార్టీ సందర్భంగా పాటలు, డ్యాన్సులు, నృత్యాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు. పాటలుపాడుతూ పాఠశాల ప్రఖ్యాతిని పొగిడారు. ఉపాధ్యాయులు నేర్పించిన విద్యాబోధనను వివరిస్తు విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. జరగనున్న పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులతో పాటు గ్రామానికి పేరు తీసుకురానున్నట్లు విద్యార్థులు వివరించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు తల్లిదండ్రులు కష్టపడి చదివించిన ఫలితానికి ఈ పదవ తరగతి ఫలితాలే నిదర్శనమని పది సంవత్సరాల పంట అని సూచించారు. ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు గౌరవాన్ని దక్కించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమ, విజయ్కుమార్, రాములు, కళావతి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం ధరఖాస్తు చేసుకోని సద్వినియోగం చేసుకోవాలి

● తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



మొయినాబాద్ మార్చ్ 18 (నగర నిజం )రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువతి, యువకులు ధరఖాస్తు చేసుకోని స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను మెనిఫెస్టోలో పెట్టిన వాటిని దశల వారిగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం రాజీవ్ ఆపన్న హస్తం పేరుతో ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఈ రోజు నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం 1-3 లక్షల వరకు రుణాలు అందించనున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ధరఖాస్తు చేసుకునే వారుధరఖాస్తుకు వెబ్సైట్ ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందనికి ప్రభుత్వం ద్వారా ఇస్తున్న స్వయం ఉపాధి కింద పొందే వారందరికి 60-80 శాతం వరకు రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకు ధరఖాస్తును ఈ రోజు నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్లో స్వీకరించనున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆయా పార్టీలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభవృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షగా ఉన్నాయని తెలిపారు. విమర్శలు మాని ఆయా పార్టీలు అభివృద్ధి కోసం సహకరించాలని గౌరీ సతీష్ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



ఖమ్మం : మార్చి 18, ( నగర నిజం ప్రతినిధి): కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆమె మేరకు ఏఐసిసి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ భారత జోడు యాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కులగనను నిర్వహించి అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బీసీ రిజర్వేషన్లు అమలు చేసినందుకు బిల్లు ఆమోదం పొంది రేపథ్యంలో కూసుమంచి మండల కేంద్రంలో బీసీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు బాణాసంచా కలుస్తూ జై రాహుల్ గాంధీ జై రేవంత్ రెడ్డి జై పొంగులేటి జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్లు కంచర్ల సుధీర్ రెడ్డి బొంగ నాయక్ ఏఎంసి మాజీ చైర్మన్ సెట్ రామ్ నాయక్ మాజీ ఎంపీపీ ముత్తయ్య మాజీ సర్పంచులు చెన్నా మోహన్ రావు భారీ వీరభద్రం మాజీ ఎంపిటీసీ మాదాసు ఉపేందర్ రావు చాట్ల పరశురాం బీసీ నాయకులు అరవపల్లి జనార్దన్ గౌడ్ కనతాలా నాగయ్య భీష్మ చారి గడ్డం గంగయ్య బెల్లంకొండ కిరణ్ బెల్లంకొండ వెంకన్న తంగేళ్ల చంద్రయ్య గుడిపల్లి రాధాకృష్ణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా శ్రీనివాసరావు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనారిటీ నాయకులు కార్యకర్తలు బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎదులాపురం మున్సిపాలిటీ నూతన కమిషనర్ ను కలిసిన మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు



ఖమ్మం : మార్చి 18,( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం ఎదులాపురం మున్సిపాలిటీ,పెద్దతండ నందు నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆళ్ళ. శ్రీనివాస రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బైరు.హరినాథ్ బాబు.వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ కందుకూరు.వెంకట నారాయణ గోనె భుజంగ రెడ్డి నాగర్జునపు ప్రద్యుమ్న చారి తోట చిన్న వెంకట రెడ్డి కిషోర్ హరి యాకోబు నగేష్ మల్లయ్య సంగయ్య వెంకటేష్ శ్రీను వెంకట రాములు శేష్ రెడ్డి గౌస్ సాయి తదితర మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యదాతథంగా ఉంచకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం



ఖమ్మం : మార్చి 18, ( నగర నిజం ప్రతినిధి) నగర ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు హెచ్చరికతెలంగాణ ప్రభుత్వం నిన్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును మార్చడం పట్ల ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మరియు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సోదరులంతా కలిసి ఖమ్మంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి పొట్టి శ్రీరాములు పేరు మార్చడాని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించి నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోకపోతే ఈ నిరసన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉద్ధృతం చేసి ఆర్యవైశ్యుల యొక్క సత్తా చూపిస్తామని ఆర్యవైశ్యులంతా ముక్త కంఠంతో నినదించారు . ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతాచందర్రావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు , ఉమ్మడి జిల్లాల వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు , చాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొప్పు నరేష్ కుమార్ ప్రముఖ బిజెపి నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్ , కిరాణం అండ్ జాగరీ మర్చంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వేములపల్లి వెంకటేశ్వరరావు , జిల్లా ఆర్య సంఘం మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ పాలకవర్గం మాశెట్టి వరప్రసాద్ రాయపూడి రవికుమార్ రాయపూడి జయరారమ్ ఊటూరి లక్ష్మీ నరసరావు , యడమకంటి రామారావు , గుంటుపల్లి దివాకర్ గుప్తా , కూరా శ్రీనివాస్ , బూర్లె పుల్లారావు , చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి , జిల్లా మాజీ నాయకులు వనమా విశ్వేశ్వరరావు నూకల శ్రీనివాస్ , వనమా కిరణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ విన్నమూరి వెంకట సుబ్బారావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారులు కొంకిమల్ల మృత్యుంజయరావు , మిట్టపల్లి కిరణ్ కుమార్ , మిట్టపల్లి సత్యం బాబు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం విద్యా కమిటీ చైర్మన్ పాల్వాయి వెంకటేశ్వరరావు , రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ , తేలుకుంట ధనుంజయ రావు , బీజ్యాల విశ్వనాథం కల్చరల్ కమిటీ చైర్మన్ కందిబండ వేణుగోపాల్ , కొత్తూరు రమేష్ చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేంకట నారాయణ , మహిళా ఆర్యవైశ్య సంఘం నాయకులు యర్రం సుజాత సముద్రాల రాజేశ్వరి , రాయపూడి ఫణి రాజ్ తదితరులు పాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయపక్షాలు మద్దతు తెలిపాయి . రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చర్యను తీవ్రంగా ఖండించారు .

## ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కోరుతూ ఖమ్మంలో నిరసన కార్యక్రమముతో పాటు బందు చేపట్టటం జరిగింది.



ఖమ్మం : మార్చి 18, నగర నిజం (ప్రతినిధి ):ఖమ్మం నగరంలో నేడు విజయవంతంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం రాష్ట్ర కో చైర్మన్ మరియు ప్రముఖ అడ్వకేట్ పల్లా రాజశేఖర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మూడుసు జాకుబ్ ప్రతాప్ మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ రాష్ట్ర నాయకులు దామల సత్యనారాయణ స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో భాగంగా.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకాగ్రీవంగా ఆమోదించినందుకుగాను ఖమ్మం జిల్లా మాలమహానాడు (ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో) ఈరోజు ఖమ్మం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో (విగ్రహం దగ్గర) జెడ్పి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందిని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో –చైర్మన్ మరియు ప్రముఖ అడ్వకేట్ పల్లా రాజశేఖర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మూడుసు జాకుబ్ ప్రతాప్ మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మరో రాష్ట్ర నాయకులు దామల్ల సత్యనారాయణ నిరసన కార్యక్రమముతో పాటు రాస్తారో క్ (ఒక 30 నిమిషాల పాటు వాహనాలను నిలిపి) బందు చేయటం జరిగింది .ఈ బందులో జిల్లా నాయకులు పెద్దలు కార్యకర్తలు ముఖ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ ఐక్యంగా ఉండబడిన ఎస్సీకులాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు సాకుతో విడదీయాలని కుట్ర కుతంత్రాలతో ప్రయత్నం చేస్తా ఉంది అని అన్నారు 341 ఆర్టికల్ ప్రకారం ఎస్సీ కులాలను విభజించే అధికారం ఏ రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని అది కేవలం పార్లమెంట్లో మాత్రమే బిల్లు పెట్టి ఆమోదించే అధికారం ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు అలాగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో– చైర్మన్ పల్లా రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి మాలలే కారణమని తెలియజేస్తూ మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో భాజాప్తిగా బిజెపికి సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ప్రయత్నించిన మాదిగ సామాజిక వర్గానికి సపోర్ట్ చేయటం నియంత విధానం అన్నారు ఈ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూన్న ఈ ప్రభుత్వం ద్వారా మాలలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని హెచ్చరించారు ఎ మాలలైతే గద్దె ను ఎక్కించారు ఆ మాలలే రేపు రాబోయే సంస్థగత ఎన్నికలలో మాలల సత్తా చూపిస్తూ మన్నారు రాష్ట్ర అధికార ప్రతినిధి మూడుసు జాకోబ్ ప్రతాప్ మాట్లాడుతూ దమ్ముంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని రద్దు చేసి బై ఎలక్షన్ పెట్టి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని సవాల్ చేశారు మాల మహానాడు గౌరవ సలహాదారులైన లింగాల రవికుమార్ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి ఈ రాష్ట్రంలో మాలలకు అన్యాయం చేస్తే ప్రతి సావాలు చేస్తూ సుప్రీంకోర్టుకి ఎస్సీ వర్గీకరణ చేయటం అన్యాయంమని మాలమహానాడు రాష్ట్ర నాయకులు అనేకమంది రద్దు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు న్యాయ న్యాయాలు పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనం 341 ఆర్టికల్ ప్రకారంగా విభజించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని ఆనాడు అములులో ఉన్న ఏ బి సి డి ల వర్గీకరణను రద్దు చేస్తూ తీర్పు ఇవ్వటం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు దామలసత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి మాలలందరూ ఐక్యంగా ఉండి తగిన బుద్ధి చెప్పాలని అప్పుడే మాలల యొక్క సత్తా ప్రభుత్వానికి అర్థం అవుతుందని ఈ సందర్భంగా ఈ ప్రభుత్వానికి సవాల్ విసిరారుఈ నిరసన కార్యక్రమంలో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రెంటాల ఆనంద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మత్రి ప్రకాష్ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మరో జిల్లా అధ్యక్షుడు కోరిట్ల చిరంజీవి ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య మరో జిల్లా అధ్యక్షుడు కొప్పుల రామారావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ పాలపాటి నిన్ను కామా ప్రభాకర్ ఉపాధ్యక్షులు కొరివి భాస్కర్ నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ కరాటే వేణు మీడియా ఇన్చార్జి పాగియోనా రిటైర్ ఎంప్లాయ్ వుల్లోజు జగన్మోహన్రావు దారా సంజీవరావు నల్లపు రమేష్ నవీన్ కొట్టే రమేష్ చింతల రవి ఆమడాల ఉపేందర్ తోకల ప్రవీణ్ రాచమల్ల ప్రశాంత్ కాలంగి మిట్టు నవీన్ మొంద్రో రాజేష్ మరియు అనేక మంది జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన హైస్కూల్ క్లాస్మేట్స్



ఖమ్మం : మార్చి 18, నగర నిజం (ప్రతినిధి ):నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన హెూం గార్డు గంట నరేష్(40) గత నెలలో సాగర్ కాల్వలో పడి మృతి చెందారు. గంట నరేష్ తో పాటు నేలకొండపల్లి హైస్కూల్లో చదివిన మిత్రుల బృందం వారి కుటుంబానికి అండగా నిలవాలని నిశ్చయించుకొని వారి పిల్లల పేరు మీద మిత్రులందరి నుండి కలెక్ట్ చేసిన 56 వేల రూపాయలు పిక్స్ డిపాజిట్ చేసి వారి పిల్లల భవిష్యత్తు భరోసా కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫిక్సడ్ డిపాజిట్ బాండ్ ని వాళ్ళ కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గంట నరేష్ మిత్రులు కాశీబోయిన శ్రీనివాస్ రామావరపు నాగరాజు దేవరశెట్టి మురళి మాగం ఉపేందర్ కళ్యాణ్ వెలగపూడి శేఖర్ సయ్యద్ ఖాసీం జర్నలిస్ట్ పాల్గొన్నారు.

## నగరానికి సమీపంలో ఉన్న మహేశ్వరంపై ఎందుకింత నిర్లక్ష్యం

- ఫ్యూచర్ సిటీ కోసం గ్రామాల్లోని ప్రజలను చైతన్య పరుస్తాం
- ఫ్యూచర్ సిటీలో కల్పకపోతే జైలుకు వెళ్ళడానికైనా సిద్ధం
- మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసి నూతన కమిటీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి



మహేశ్వరం మార్చ్ 18 (నగరనిజం) :నగరానికి అతి సమీపంలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గంపై ప్రభుత్వం ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ నూతన చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని కర్నాటి మనోహర్ (బ్యాంక్ ఆఫ్ బరోడా) భవనంలో మంగళవారం రెండవ సారి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో పార్టీలకతీతంగా మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు పక్కన పెట్టి ఫ్యూచర్ సిటీ కోసం పోరాడదమని పార్టీలకతీతంగా రాజకీయ నాయకులతో పాటు మేధావులకు ఆయన పిలుపునిచ్చారు. మహేశ్వరం మండల పరిధిలోని ముప్పై మూడు గ్రామపంచాయతీలను ఫ్యూచర్ సిటీలో కలిపేంతవరకు నిరాహార దీక్ష చేయడానికైన సిద్ధంగా ఉన్నామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. మహేశ్వరం ప్రాంతం పై వివక్షత చూపిస్తే భవిష్యత్ తరాలకు మనం ద్రోహం చేసిన వారమవుతామని ఆయన ఖరాఖండిగా తెలిపారు. మహేశ్వరం మండల పరిధిలోని గ్రామాల్లోని ప్రజలకు ఫ్యూచర్ సిటీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మహేశ్వరాన్ని పరిపాలిస్తున్న నాయకులంతా స్థానికేతరులు కావడం వల్లనే మహేశ్వరం నియోజకవర్గం మరింత వెనుకబాటు తనానికి గురవుతుందని ఆయన తెలిపారు. పదవులు ముఖ్యం కాదు మన ప్రాంత అభివృద్ధి కోసం స్వార్థం లేకుండా ఎంతవరకైన తెగించి పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిని దిబ్బంధం చేయడానికైన సిద్ధంగా ఉన్నామన్నారు. మహేశ్వరంలో చైతన్యం లేకపోవడం వల్లనే స్థానికేతరులు చలామణి చేస్తున్నారని వారు ఆరోపించారు. మహేశ్వరం ప్రాంతాన్ని పరిపాలిస్తూ అభివృద్ధిని పట్టించుకోకుండా వాడుకొని వదిలేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దోమ యాదగిరి రెడ్డి కడారి జంగయ్య యాదవ్, దత్తు నాయక్, పోతర్ల సుదర్శన్ యాదవ్, కర్నాటి మనోహర్, కాకి ఈశ్వర్ వనంపల్లి శ్రవణ్, యాదష్, స్వర్ణగంటి సుభాష్, మల్లేష్ యాదవ్, అంద్యానాయక్, కర్నాటి చంద్రకాంత్ వర్కల యాదగిరి గౌడ్, అఖిలపక్ష నాయకులు భారీగా పాల్గొన్నారు.



## మహాలక్ష్మిలకు ఆర్టీసీ బస్సులతో అవస్థలు

- డీజిల్ అయిపోయి ఆగిపోయిన ఆర్టీసీ బస్సు.
- బస్సులపై ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ కరువు
- జిల్లాలో ఫిట్నెస్ లేని బస్సులు మరెన్నో



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 18 నగరనిజం: తెలంగాణ మహాలక్ష్మి లకు ఆర్టీసీ బస్సులతో అవస్థలు.వికారాబాద్ జిల్లా కేంద్రంలో డీజిల్ లేక బస్సులు ఆగిపోయిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకోవడం సోంచనీయమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ నుండి పరిగి వెళ్లే రూట్ బస్సులలో కలెక్టర్ కార్యాలయ సమీపంలో బస్సులో డీజిల్ లేక ఆగిపోయాయని ప్రయాణికులు పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారుల వికారాబాద్ కేంద్రంలోనే ఉన్న కానీ బస్సులలో డీజిల్ అయిపోవడం విడ్డూరకరమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. డీజిల్ అయిపోవటముతో బస్సు డ్రైవర్ వేరే బస్సులో వెళ్లండి అని చెప్పడం జరిగిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులు ఆర్టీసీ డిపో నుండి బయలుదేరేటప్పుడు ఉందా లేదా అని డ్రైవర్లు చూసుకోవాల్సిన బాధ్యతను మరిచారు. అంటే ఆర్టీసీ ఎంత చురుకుగా పనిచేస్తుందో అర్థమవుతుందని ప్రజలు మండిపడుతున్నారు. ఆర్టీసీలో సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకుండా ఈ విధంగా బయటికి బస్సులను పంపియడం చాలా బాధాకరమైన విషయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులో కనీసం డీజిల్ కూడా చూసుకోకుండా బస్సులు నడిపిస్తున్నారంటే ఆర్టీసీ అధికారుల పనితీరు ఎలా ఉందో దీన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుందని ప్రయాణికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ సిబ్బందిపై సంబంధిత అధికారులు పర్యవేక్షించి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రామాలయం నూతన కమిటీకి ఘన సన్మానం



చౌటుప్పల్ మార్చ్ 18 (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి బేడ బుడగ జంగాల కాలనీలో బేడ బుడిగ సంఘం ఆధ్వర్యంలో రామాలయం నూతన కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం,తూర్పాటి నరసింహ, రత్న నగర్ ముత్యాలమ్మ గుడి కమిటీ అధ్యక్షులు తూర్పాటి శంకర్, పస్తం యాదయ్య, కృష్ణ,తూర్పాటి దశరథ, పస్తం రాంబాబు, తూర్పాటి యాదయ్య,కళ్యాణ్, సత్తయ్య,వస్తాం బుజ్జమ్మ, మల్లమ్మ,ఎల్లమ్మ, వెంకన్న, శీను తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 18 నగర నిజం కొందుర్గు మండలం టేకులపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరామర్శించారు. మోహన్ రెడ్డి కూతురు ప్రగతి రెడ్డి, మరికొందరు అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కారణంగా హైదరాబాద్ లోని కొత్తపేట లోని వారి నివాసం చేరుకుని మోహన్ రెడ్డికి సానుభూతి తెలియజేశారు. జగరిగిన సంఘటన చాలా బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మరియు కొందుర్గు జడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ,బిఆర్ఎస్ మాదేవ్ పూర్ రవిందర్ రెడ్డి, టేకులపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నారెడ్డి, శ్రీశైలం,వెంకటేష్, రాములు, ఆరిఫ్,తదితరులు మోహన్ రెడ్డి ని పరామర్శించారు.


## రైతన్నకు కొండంత అండ సహకార సంఘం పిఎసిఎస్ చైర్మన్ గొర్లపల్లి అశోక్

- మోత్కులగూడ గ్రామానికి చెందిన జట్ట హనుమయ్యకు 30 లక్షలు మంజూరు. లబ్ధిదారునికి చెక్కును అందజేసిన చేగూర్ చైర్మన్,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 18 నగర నిజం రైతన్నకు కొండంత అండగా సహకార సంఘం ఉండగా! దిగులు ఎందుకు! చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొర్లపల్లి అశోక్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగురు సింగిల్ విండో కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గొల్లపల్లి అశోక్ మాట్లాడుతూ... రైతన్నకు ఎల్లవేళలా కోపరేటివ్ బ్యాంకు పని చేస్తుందని, అందులో భాగంగానే సింగిల్ విండో బ్రాంచ్ డైరీ లోను 30 లక్షల రూపాయలను మోత్కులగూడా గ్రామానికి చెందిన రైతు హనుమయ్యకు మంజూరు. అయినట్లుగా అయిన తెలిపారు. లబ్ధిదారునికి చెక్కు ద్వారా అమౌంట్ అందజేసినట్లుగా ఈ కార్యక్రమంలో సీఈవో ఎం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం విలేకర్లతో మట్లాడినా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



మొయినాబాద్,18 (నగర నిజం ): రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువతి, యువకులు ధరఖాస్తు చేసుకోని స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను మెనిఫెస్టోలో పెట్టిన వాటిని దశల వారిగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం రాజీవ్ ఆపన్న హస్తం పేరుతో ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఈ రోజు నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం 1–3 లక్షల వరకు రుణాలు అందించనున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ధరఖాస్తు చేసుకునే వారు ధరఖాస్తుకు వెబ్సైట్ %స్త్రశీఎఎం.ష్రస్త్ర.స్త్రశీఙ.ఱఅ% ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందనికి ప్రభుత్వం ద్వారా ఇస్తున్న స్వయం ఉపాధి కింద పొందే వారందరికి 60–80 శాతం వరకు రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకు ధరఖాస్తును ఈ రోజు నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్లో స్వీకరించనున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆయా పార్టీలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభవృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షగా ఉన్నాయని తెలిపారు. విమర్శలు మాని ఆయా పార్టీలు అభివృద్ధి కోసం సహకరించాలని గౌరీ సతీష్ పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



మొయినాబాద్,18 (నగర నిజం): విద్యార్థులు జరగనున్న పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి హిమాయత్నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు ఫెర్వేల్ పార్టీ సమావేశాన్ని 9వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పేర్వల్ పార్టీ సందర్భంగా పాటలు, డ్యాన్సులు, నృత్యాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు. పాటలుపాడుతూ పాఠశాల ప్రఖ్యాతిని పోగిడారు. ఉపాధ్యాయులు నేర్పించిన విద్యాబోధనను వివరిస్తు విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. జరగనున్న పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులతో పాటు గ్రామానికి పేరు తీసుకురానున్నట్లు విద్యార్థులు వివరించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ వది సంవత్సరాల పాటు తల్లిదండ్రులు కష్టపడి చదివించిన ఫలితానికి ఈ పదవ తరగతి ఫలితాలే నిదర్శనమని సూచించారు. ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు గౌరవాన్ని దక్కించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమ, విజయ్కుమార్, రాములు, కళావతి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్ష హాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేదు
- జిల్లాలో పది పరీక్షలు రాయనున్న 12903 మంది విద్యార్థిని విద్యార్థులు
- జిల్లాలో పది పరీక్షలకు 69 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- సంబంధిత అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచన తెలియజేసిన కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 18 నగర నిజం : జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలనీ, ఎట్టి పరిస్థితుల్లో కూడా పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోను అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలోని తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, 10వ తరగతి పరీక్షా కేంద్రాలచీఫ్ సూపర్డెంట్ లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లైయి%శీ%గ్ స్క్వార్డ్ ,పోలీస్ స్టేషన్ కస్టోడియన్ లకు వీడియో కాన్ఫరెన్సు ద్వార సూచనలు చేశారు. ఈ సంవత్సరం జిల్లా నుండి బాలురు 6450 మరియు బాలికలు 6453 మొత్తం 12903 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారని, ఈ పరీక్షల నిర్వహణ జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఇట్టి కేంద్రాల నిర్వహణ మరియు పరిశీలన కొరకు 20 మంది ఎమ్మార్వోలు, 20 మంది ఎంపీడీవోలు, 20 మంది ఎంఈఓ లు, 69 మంది చీఫ్ సూపరిడెంట్, 69 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, 8 మంది పోలీస్ స్టేషన్ కస్టోడియన్స్, 13 మంది రూట్ ఆఫీసర్స్, 69 మంది సెట్టింగ్స్ స్విట్స్, 10 మంది ఫ్లైయింగ్ స్పాట్స్, 732 మంది ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థి పరీక్ష రోజు కంటే ముందే తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే తెలుసుకొని ఉండాలని,ప్రతిరోజు విద్యార్థులు పరీక్ష కేంద్రంకి ఉదయం ఒక గంట ముందుగానే చేరుకోవాలని తెలిపారు. పరీక్ష ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. కావున ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు ఐదు నిమిషాలు సమయం ఇవ్వబడుతుంది అనగా 9:35 వరకు విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారు. ఆ తరువాత వచ్చిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం ఉండదన్నారు. పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశించి ఏ వ్యక్తి దగ్గర కూడా మొబైల్ ఫోన్ ఉండడానికి వీలు లేదన్నారు. ఏఎన్ఎం ల దగ్గర కూడా మొబైల్ ఫోన్ ఉండడానికి వీలులేదు. పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశించి వ్యక్తులు అనగా పరీక్ష కేంద్రం సిబ్బంది మరియు స్క్వాడ్స్ తప్ప వేరే ఎవరు ప్రవేశించరాదని ,ప్రతి విద్యార్థిని తప్పకుండా క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత ఎలాంటి మెటీరియల్స్ లేదని నిర్ధారించుకొని కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు. ముఖ్యంగా బాలురకు మరియు బాలికలకు ప్రత్యేకంగా తనిఖీ చేసే ఉపాధ్యాయులను టీములుగా ఏర్పాటు చేయాలి. నిర్ధారిత సమయానికి కంటే ముందే సిబ్బంది పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ప్రశ్నాపత్రాన్ని నిర్దేశించిన సమయానికి స్వయంగా సిఎస్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప్రతి రూమ్కు తీసుకొని వెళ్లాలి. పరీక్షకు హాజరు కానటువంటి విద్యార్థుల ప్రశ్నాపత్రాలను వెంటనే తీసుకొని వాటిని భద్రంగా దాచి ఉంచాలన్నారు. ఇతరులను ఎవ్వడిని పరీక్ష కేంద్రం లోనికి అనుమతించరాదని అన్నారు. కాంపౌండ్ వాల్ సరిగా లేని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని అదనంగా నియమించుకోవాలి. సి ఎస్ మరియు డి వో లు ఇన్విజిలేటర్స్ కు పరీక్ష రోజుకు ముందు రోజు కచ్చితంగా సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన, ఖచ్చితమైన ఆదేశాలను ఇవ్వాలి. ప్రతి పరీక్ష కేంద్రం లో కచ్చితంగా మంచినీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ,లైటింగ్, ఫ్యాన్స్ ఉండేవిధంగా పరీక్ష కంటే ముందు రోజే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పరీక్షలు ప్రారంభమైన తేదీ 21.03.2025 నుండి పరీక్షలు ముగిసే వరకు 03.04.2025 పదవ తరగతి పరీక్షలకు నియమించబడిన సిబ్బంది ఎవరు కూడా ఎలాంటి సెలవులు వాడుకోకూడదన్నారు. పరీక్ష కేంద్రంలోనికి మధ్యాహ్న భోజన కార్మికులు గాని ఒకే కాంపౌండ్లు ఉన్నటువంటి ఇతర పాఠశాలల విద్యార్థులు గాని సిబ్బంది గాని పరీక్ష ప్రారంభం నుండి పరీక్ష ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడరు. సూచనలను కచ్చితంగా పాటించాలి ఏ విధమైన పొరపాటు జరిగిన కఠినమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, స్థానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎంఈఓ లు, టీఎస్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లు తదితరులు పాల్గొన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కంట్రోల్ రూమ్ యొక్క ఫోన్ నెంబర్: 08416 235245. కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోగలరు.

## బీసీ బిల్లుల ఆమోదం

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సాధించిన విజయం

తెలంగాణ జాగృతి ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల సురేందర్





హైదరాబాద్/నగర నిజం : తెలంగాణ అసెంబ్లీలో బీసీల కోసం ప్రత్యేకంగా రెండు బిల్లులు ఆమోదం పొందిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలు సంబరాలు నిర్వహిస్తున్నారు. బీసీ హక్కుల కోసం కొనసాగించిన నిరంతర పోరాటానికి ఇది గొప్ప విజయమని జాగృతి నాయకత్వం పేర్కొంది. తెలంగాణ జాగృతి ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల సురేందర్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో బీసీల కోసం ప్రత్యేకంగా రిజర్వేషన్లు పెంచాలని, వారికి ప్రాధాన్యత ఇవ్వాలని మొదటి నుంచీ డిమాండ్ చేస్తూ వచ్చినట్లు జాగృతి నేతల గుర్తు చేశారనీ,.42% రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లులు పాస్ కావడం మండల్ కమిషన్ రిపోర్ట్ వచ్చినప్పటి నుంచి బీసీలకు జరిగిన అతి పెద్ద న్యాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి ఎల్బీనగర్ నియోజకవర్గం తరఫున కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు. బీసీ హక్కుల కోసం ఇదే స్ఫూర్తితో చట్టసభల్లో మరింతగా కృషి చేయాలని, బీసీ బిల్లును అమలు చేసేందుకు ఉద్యమాన్ని మరింత బలపరిచేందుకు నాంది పలకాలని జాగృతి నాయకత్వం కోరింది. ప్రభుత్వం ఒక్క బిల్లుతో సరిపెట్టుకునే ప్రయత్నాన్ని ఎండగట్టిన జాగృతి, రెండు వేర్వేరు బిల్లుల ఆవశ్యకతను బలంగా నొక్కి చెప్పింది. ప్రజలకు ఈ విజయం మరింత స్పష్టంగా తెలియ జేసేందుకు ఎల్బీనగర్ నియోజవర్గం వ్యాప్తంగా జాగృతి కార్యకర్తలకు సంబరాల తో పాటు వాయిస్ ని వినిపిస్తామని ఆయన అన్నారు.

## అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు నాట్కో ఫార్మా పరిశ్రమ యాజమాన్యం చేయూత కృతజ్ఞతలు తెలిపిన అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులు



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 18 నగరం నిజం నందిగామ మండల పరిధిలోని మేకగూడా శివారులోని నాట్కో ఫార్మా పరిశ్రమ యాజమాన్యం దేవాలయ నిర్మాణానికి తమ వంతుగా ఐదు లక్షల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పరిశ్రమ ప్రతినిధులు సత్యనారాయణ, ప్రసాద్, సాంబశివరావులు దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించి దేవాలయ కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. నాట్కో పరిశ్రమ సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ దేవాలయ కమిటీ సభ్యులు పరిశ్రమ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ దేవాలయ కమిటీ సభ్యులు దేపల్లె అశోక్ గౌడ్, దేపల్లి కుమార్ గౌడ్, ఎదిర శ్రీకాంత్ గౌడ్, తుమ్మల నరసింహులు, సి కృష్ణ బంట్రపు జంగయ్య గౌడ్, మెక్కొండ కుమార్ గౌడ్, నరసింహులు, మల్లేష్, నిరంజన్, రమేష్, అంజి,నెహ్రూ బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమి మోడల్ హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నారాయణపేట, మార్చి 18, ( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గౌతమ్ మోడల్ హై స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ ఒక రోజు కలెక్టర్ గా పల్లవి డి ఈ ఓ గా ఆంజనేయులు ప్రిన్సిపాల్ గా శిరీష కరెస్పాండెంట్ అభినయశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో స్కూల్ కరెస్పాండెంట్ కొత్తపల్లి రాజేందర్ రెడ్డి , అకాడమిక్ అడ్వైసర్ ముక్తార్ ప్రిన్సిపాల్ మహేందర్ అలాగే ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### నేడు మరికల్‌కు పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రాక

## ముస్లింలకు ఇఫ్తార్ విందు



**నారాయణపేట,మార్చి 18, ( నగరనిజం ): పేట జిల్లాలోని మరికల్ మండలంలో నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పర్యటన సాయంత్రం 6 గంటలకు వస్తున్నారని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడం జరుగుతుంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, అభిమానులు, మైనార్టీ సోదరులు, అందరు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మరికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, నాయకులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

## రేవతి, తన్వి యాదవ్ విడుదల చంచల్‌గూడ జైలు వద్ద స్వాగతం న్యాయవాది లలితారెడ్డిని అభినందించిన కొత్తూరు టిఆర్ఎస్ నాయకులు



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 18 నగర నిజం : తెలంగాణ ఆడబిడ్డలు జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవులు చంచల్ గూడా జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, జైలు వద్ద వారికి స్వాగతం పలికారు. వారిని ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ జర్నలిస్టులకు అండగా ఉంటుందని అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు. వీరి విడుదలకు కృషిచేసిన న్యాయవాది లలితారెడ్డిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, నాయకులు మేకల రాఘవేందర్ యాదవ్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గంధం పెద్ద బాలయ్యని పరామర్శించి అండగా ఉంటామని హామీ

- టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మాదిగ





**వనపర్తి జిల్లా: నగర నిజం (మార్చి 18 ప్రతినిధి ఎర్రమను బాలరాజు )వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డుకు చెందిన గంధం పెద్ద బాలయ్య కి షుగర్ వ్యాధితో బాధపడుతున్నరు 3 రోజులుగా అనారోగ్యం బాగు లేనందున విషయం తెలుసుకున్న మంగళవారం నాడు 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ వార్డుకు చెందిన వనపర్తి జిల్లా ఎస్సీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు మాదిగ,గంధం రవి శ్రీ గంధం మహేష్ ఈరపోగు అంజి గంధం ఆశమ్మ అందరూ కలిసి గంధం పెద్ద బాలయ్య గారి ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది వారు త్వరగా కోలుకోవాలని వారి కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యం ఇవ్వడం జరిగింది**

# విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి

## - రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్-

- శివరాంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు
- 60 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్న శివరాంపల్లి హైస్కూల్
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు








రాజేంద్రనగర్, మార్చి 18(నగరనిజం ప్రతినిధి):విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో జీవితంలో పైకి ఎదగాలని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, అందువల్ల విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థితికి చేరుకోవడం ద్వారా అటు కన్న తల్లిదండ్రులకు, ఇటు పాఠశాల ఉపాధ్యాయులకు పేరు తేవాలని ఆయన ఉద్బోదించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎంఈఓ శంకర్ రాథోడ్.... మనిషి ఎదుగుదలకు విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని చెప్పారు. విద్యార్థి దశ నుండే చక్కని క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. చెడు స్నేహం, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని లక్ష్యంపై దృష్టి సారించాలని ఎంఈఓ శంకర్ రాథోడ్ దిశా నిర్దేశం చేశారు. శివరాంపల్లి 60 ఏళ్ల పాఠశాల చరిత్రలో తొలిసారిగా వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు స్కూల్ ప్రధానోపాధ్యాయులు కిషన్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి.

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులను ఎంఈఓ శంకర్ రాథోడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కిషన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సునీత, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# 100 పిట్ల రోడ్డును ఎవరి స్వలాభాల కోసం తగ్గించారు

## మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,



షాద్ నగర్ ప్రతినిధి మార్చ్ 18 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరుగుతున్నాయని బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుబడిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పడం ఆయన స్థాయికి ఏమాత్రం తగదని మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కొత్తూరు మున్సిపాలిటీని దత్తత తీసుకొని అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కోసిగి శ్రీనివాస్ చింతకింది చంద్రకళ రాజేంద్ర గౌడ్,మాధవి గోపాల్ గౌడ్ లతో కలిసి పాపిరస్ పోర్ట్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హయాంలో సుమారు వంద కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు చూపెడుతున్న ప్రొసిడింగ్ కాపీలు చిత్తు కాగితాలని కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాకనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిధులు మంజూరు చేయడంతోనే పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని అదే నిజమైతే అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలతో కాంగ్రెస్ నాయకులు ముందుకు తీసుక రావాలని ఆమె సవాల్ విసిరారు. ప్రొసిడింగ్ కాపీలు లేకుండా పనులు తామే చేశామనడం కాంగ్రెస్ నాయకులకు ఏమాత్రం తగదని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన పనుల్లో కేవలం 10 శాతం చేసిన సంతోషిస్తామని ఎద్దేవా చేశారు.15 నెలల్లో మీరు తెచ్చిన ఒక్క ప్రొసీడింగ్ కాపీనైన చూపెట్టాలని అన్నారు.పూలే చౌరస్తా నుండి వినాయక స్టీల్ పరిశ్రమ వరకు వేస్తున్న 100 ఫీట్ల రోడ్డును గత ప్రభుత్వం మంజూరు చేస్తే దానిని సగానికి సగం తగ్గించి పనులు చేస్తూ అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు.ఎవరి లబ్ధి కోసం 100 ఫీట్ల రోడ్డును తగ్గించారో ప్రజలకు తెలపాలని ఆమె డిమాండ్ చేశారు.మున్సిపాలిటీలో ఎలాంటి ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ అయిన తనకు మున్సిపాలిటీలో జరుగుతున్న పనులకు ఎలాంటి సమాచారం లేకుండా ఎమ్మెల్యే పర్యటిస్తూ పలు శంకుస్థాపన కార్యక్రమాలు. చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కర్రోళ్ల లక్ష్మయ్య,శివ చారి,రవి నాయక్,సిటీ కేబుల్ వెంకటేష్, ఓం ప్రకాష్ చారి,బండి శ్రావణ్ యాదవ్,రాఘవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# -మాదిగల జాతిపిత మందకృష్ణ -

## ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ

- రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారన్న మద్దిలేటి
- అసెంబ్లీలో వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించడం పట్ల మద్దిలేటి హర్షం
- వర్గీకరణ లక్ష్యాన్ని ముద్దాడిన మందకృష్ణ మాదిగల జాతిపిత గా అభివర్ణించిన మద్దిలేటి




రాజేంద్రనగర్, మార్చి 18(నగరనిజం ప్రతినిధి):వర్గీకరణ లక్ష్యాన్ని సాధించడానికి మూడు దశాబ్దాల రాజీలేని ఉద్యమం సాగించిన మందకృష్ణ మాదిగ మాదిగల పాలిట జాతిపిత అని ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ ప్రశంసించారు. మరోవైపు మూడు దశాబ్దాల వర్గీకరణ లక్ష్యాన్ని నెరవేర్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నాడు తెలంగాణ అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు కు ఆమోదం లభించడం పట్ల మద్దిలేటి మాదిగ హర్షం వ్యక్తం చేశారు. మాదిగల ఆకాంక్షలు నెరవేర్చడానికి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పాటు అలుపెరుగని పోరాటం సాగించారని ఆయన కొనియాడారు. వర్గీకరణ లక్ష్యసాధన పోరాటంలో ఎందరో ఉద్యమకారులు ప్రాణాలు కోల్పోయారని మద్దిలేటి మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ దిశగా చర్యలు చేపట్టడం అభినందనీయం అన్నారు. లక్ష్యాన్ని పక్కదారి పట్టకుండా ఉద్యమాన్ని సజీవంగా నిలిపిన ఘనత మందకృష్ణ మాదిగకు దక్కుతుందన్నారు. మాదిగల ఆకాంక్షను నెరవేర్చడానికి 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ మాదిగల జాతిపితగా మద్దిలేటి అభివర్ణించారు. వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన పోరాటం దేశంలో మరొకటి లేదని ఆయన గుర్తు చేశారు. మాదిగల ఆకాంక్షను గౌరవిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా వర్గీకరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల మద్దిలేటి మాదిగ ఆనందం వ్యక్తం చేశారు. వర్గీకరణ లక్ష్యసాధన ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల కు ఈ విజయం అంకితం అన్నారు. అయితే అసెంబ్లీలో వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినట్లుగానే చట్టబద్ధత కల్పించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని మద్దిలేటి మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అఖిలపక్షంతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత లభించేలా కృషి చేయాలని కోరారు.

# ప్రశంస పత్రం అందుకున్న పబ్బె ప్రియాంక

- సంతోషం వ్యక్తపరచిన చేగురు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 18 నగర నిజం : తెలంగాణ ఎక్సైజ్ అకాడమీ హైదరాబాద్ నందు మహిళా కానిస్టేబుల్ పాసింగ్ ఔట్ పరేడ్ లో భాగంగా చేగూర్ గ్రామానికి చెందిన పబ్బే ప్రియాంకాకి అకాడమీ జాయింట్ డైరెక్టర్ శ్రీ శశిధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది. ఇందులో భాగంగా కుటుంబ సభ్యులు పబ్బె బాలమ్మ పిఏసిఎస్ డైరెక్టర్ పబ్బె జంగయ్య పంచాయతి సెక్రెటరీ పాల్గొన్నారు.

# జర్నలిజం ఇదే నిజమైన ఇజం

- జర్నలిస్ట్ ప్రశాంత్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 18 నగర నిజం :జర్నలిజం అంటే బ్రోకరిజం కాదని వికారాబాద్ జిల్లా నగర నిజం తెలుగు దినపత్రిక జిల్లా పాత్రికేయులు ప్రశాంత్ కుమార్ అన్నారు. జర్నలిజం అంటే తూటా లేని తుపాకి లాంటిదని,రక్తం చూడని కత్తి లాంటిదని నేలను చదును చేసే నాగలి వంటిదని ఆయన తెలిపారు.జర్నలిస్ట్ అంటే కలం పట్టిన సైనికుడు, జర్నలిస్ట్ అంటే అక్షరాలను తూటాల్లా చేసుకుని, అవినీతి లొసుగులను బయటకులాగే వేటగాడు.. పొలంలో విత్తుని మొలకెత్తించడానికి రైతు తన శ్రమను ఎలా ధారపోస్తాడో, ఒక వార్తను సేకరించడానికి, విలేఖరి తన సర్వశక్తులూ ఉపయోగిస్తాడు.. అతనిది బ్రతుకు పోరాటం.. ఇతనిది మంచిని బ్రతికించాలనే ఆరాటం.. జర్నలిజం బ్రతుకు అక్షరాల వెంట పరిగెడుతుంది..ఉరుకుల పరుగుల జీవితంలో, తన చుట్టూ ఎన్ని సమస్యలు చుట్టిముట్టినా తట్టుకుని సమాజంలో ఉన్న సమస్యలకి పరిష్కారం చూపించాలనే తపనతో, కనిపించిన ప్రతి దాంట్లో జర్నో కోణాన్ని వెతుక్కుంటాడు.. అలా రోజూ కామన్ మ్యాన్ లా ఆలోచించి జర్నీ మొదలు పెడతాడు జర్నలిస్టు... ఆ గడియారం ముల్లు ఒకటి నుండి పన్నెండుదాకా తిరిగితే.జర్నలిస్టు లోకం చుట్టు తిరుగుతూ, 24 గంటలు అదే ధ్యాసలో బ్రతికేస్తాడు. పేరుకు అతనికి 8 గంటలే డ్యూటీ అయినా. నిద్రపోనంత వరకు, బుర్ర మాత్రం సమాజం చుట్టే తిరుగుతూ ఉంటుంది అదే జర్నలిజం.

# విద్యార్థులు పెద్ద కలలు కనండి వాటిని సాధించండి:ఎస్పి రావుల గిరిధర్






కొల్లాపూర్ మార్చి 19 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపూర్ బుధవారం వార్షికోత్సవము మరియు పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ రావులగిరిధర్ మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ హాజరయ్యారు. పాఠశాల జిహెచ్ఎం ఆనంద్ మరియు ఉపాధ్యాయ బృందం మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు డైమండ్ లాగా విలువైనటువంటి జీవితాన్ని పొందాలని మన లక్ష్యం ఉన్నతంగా ఉండాలని ఆ ఉన్నత లక్ష్యాల కోసం పట్టుదలతో సాధించాలి అని విద్యార్థులు కోరారు. మనము ఏది కావాలని గట్టిగా తలుస్తామో అది సాధిస్తాము కాబట్టి ప్రతిరోజు మనం నేను ఇది కావాలి అని గట్టిగా తలుచుకోండి దాన్ని సాధించడం కోసం ప్రయత్నం చివరి వరకు చేయండి విజయం అదే మీకు వరిస్తదని తెలిపారు. మంచి క్రమశిక్షణతో మంచి పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు మోటివేషన్ చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ.. మన పాఠశాల విద్యార్థులు జిల్లాలో రాష్ట్రంలో దేశంలో మంచి ప్రఖ్యాతలు తీసుకురావాలనీ మాందాపూర్ పాఠశాల ప్రగతి జిల్లాలో రాష్ట్రంలో దేశంలో విస్తరించేలా విద్యార్థులు కృషి చేయాలని అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి శ్రీనివాసులు సార్ మరియు పానగల్ ఎస్పై శ్రీనివాసులు సార్ డి సి ఈ బి సెక్రెటరీ చంద్రశేఖర్ సార్ ఏ సి జి ఈ గణేష్ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రాజీవ్ యువ వికాస పథకం

- అన్ని కులాల వారికి ఒక వరం
- పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ఎస్.సూర్య మోహన్ రెడ్డి



నారాయణపేట, మార్చి 18,( నగర నిజం ): తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ,50,000/- రూపాయల నుండిలి 4,00,000/-రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి తెలిపారు.దీనిలో కనీసం 60 % నుండి 80% వరకు సబ్సిడి కూడా అందిస్తోందని ఆయన వివరించారు.

**దరఖాస్తు కు కావాల్సినవి**

1. ఆధార్ కార్డు
2. కుల ధృవీకరణ పత్రం ,ఆదాయ ధృవీకరణ పత్రం 2024-25 తప్పనిసరి (అన్ని కులాల వారికి )
3. పాన్ కార్డు
4. పాస్ పోర్ట్ సైజ్ ఫోటో
5. ధరకాస్తు దారుడి ఫోన్ నంబర్

**ముఖ్య సూచన : ఒక రేషన్ కార్డులోని కుటుంబ సభ్యులలో ఒకరికి మాత్రమే మంజూరుకు అవకాశం కలదు..**

**ఉపాధి అంశాలు :**

**వ్యవసాయానికి సంబంధించిన అంశాలు....**

1.ఎద్దుల బండ్లు
2.ఆయిల్ ఇంజిన్
3.పంప్ సెట్
4.ఎయిర్ కంప్రెషర్
5.పత్తి సేకరణ యంత్రం
6.వేరుషనగ మిషన్
7.వర్మీ కంపోస్ట్
8. ఆయిల్ ఫామ్ పంట

**పశుపోషణ.....**

1. గేదెలు
2. ఆవులు
3. డైరీ ఫారం
4. కోడిగుడ్ల వ్యాపారం
5. చేపల వ్యాపారం
6. మేకల పెంపకం
7. పాల వ్యాపారం
8. పౌల్ట్రీ ఫారం
9. గొర్రెల పెంపకం

**సొంత వ్యాపారం....**

1. ఎయిర్ కూలర్ల వ్యాపారం
2. స్టీల్ సామాన్ల వ్యాపారం
3. ఆటోమొబైల్ షాపు
4. బేకరీ షాపు
5. గాజుల దుకాణం
6. హెయిర్ కటింగ్ షాపు
7. బుట్టల తయారీ షాపు
8. బ్యూటీ పార్లర్ షాపు
9. జనరల్ స్టోర్
10. ఇటుకలు తయారీ వ్యాపారం
11. డిష్ టీవీ ల ఏర్పాటు
12. వడ్రంగి షాపు
13. సీసీ కెమెరాల రిపేర్ షాప్
14. ఎలక్ట్రిక్ షాపు
15. ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం వైరింగ్ కేంద్రం
16. మగ్గం టైలరింగ్
17. చెప్పులు అమ్మే దుకాణం
18. పండ్ల వ్యాపార కేంద్రం
19. పండ్ల రసాల దుకాణం
20. బట్టల దుకాణం
21. కిరాణం జనరల్ స్టోర్
22. జనరేటర్ షాప్
23. గిఫ్ట్ ఆర్టికల్ షాప్
24. బంగారు నగల దుకాణం
25. పిండి గిర్ని కేంద్రం
26. హోటల్ ఏర్పాటు
27. ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు
28. ఐరన్ బిజినెస్
29. లేడీస్ కార్నర్
30. లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్
31. పేపర్ ప్లేట్ల తయారీ
32. లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం
33. అగరబత్తుల తయారీ
34. మినీ సూపర్ బజార్
35. మెడికల్ అండ్ జనరల్ స్టోర్
36. ఆటో టిఫిన్ సెంటర్
37. మోటార్ మెకానిక్
38. మోటార్ అండ్ పైప్ లైన్
39. మటన్ షాపు
40. పాన్ షాపు
41. పేపర్ బ్యాగుల తయారీ
42. ఫోటో అండ్ వీడియో షాపు
43. పిండి గిర్ని
44. ఫిల్టర్ వాటర్ కేంద్రం
45. రెడీమేడ్ బట్టల దుకాణం
46. చీరల వ్యాపారం
47. స్లాబ్ కటింగ్ మిషన్
48. స్ప్రే పెయింటింగ్ మిషన్
49. స్టీల్ అండ్ సిమెంట్
50. స్టిచింగ్ మిషన్
51. సప్లయర్స్ షాపు
52. మిఠాయిల షాపు
53. టైలరింగ్
54. వెల్డింగ్ షాపు
55. వాటర్ సర్వీసింగ్ సెంటర్
56. కూరగాయల వ్యాపార షాపు
57. టిఫిన్ అండ్ టీ షాప్
58. టీవీ మెకానిక్ షాప్
59. సెల్ ఫోన్ రిపేర్ షాప్
60. సిమెంటు ఐరన్ షాపు
61. సెంట్రింగ్ పరికరాల షాపు
62. చెప్పుల తయారీ షాపు
63. చికెన్ సెంటర్
64. బట్టల వ్యాపారం
65. కాఫీ హోటల్
66. కాంక్రీట్ మిల్లర్స్ పరికరాలు
67. కూల్ డ్రింక్ షాప్
68. క్రేన్
69. కర్రీస్ పాయింట్
70. సైకిల్ మెకానిక్
71. వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు
72. డీజిల్ ఆటో
73. డిజిటల్ కెమెరా షాపు
74. సెటప్ బాక్స్ ల ఏర్పాటు
75. కూరగాయల దుకాణం

పై వాటికి మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేయాలి. వీటికి చివరి తేదీ : 05/04/2025 ఆయన వివరించారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఏప్రిల్ 1, 2025 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకుంటే, రాబోయే ఎన్నికల్లో ఓటరుగా గుర్తింపు

- వివిధ రాజకీయా పార్టీల నాయకులతో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 19(ప్రతినిధి ఎర్రమను బాలరాజు)రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఫామ్ 6, 7, 8 లపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఫామ్ 6, 7, 8 లపై అవగాహన కలిగి ఉండాలని, వీటిపై ఏమైనా సందేహాలు ఉంటే నివేదిస్తే, వాటిని ఎన్నికల సంఘానికి సమర్పించడం జరుగుతుందని చెప్పారు. ఏప్రిల్ 1, 2025 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ గా నమోదు చేయవచ్చని చెప్పారు. ఎవరైనా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసం మారినప్పుడు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకొని మార్పు జరిగిన ప్రాంతంలో ఓటు పొందవచ్చని చెప్పారు. అదేవిధంగా, మరణించిన వారి ఓట్లను జాబితా నుంచి తొలగించేందుకు ఫామ్ 7 ద్వారా అప్లై చేయవచ్చని చెప్పారు. ఫామ్ 7 ఎవరైనా దరఖాస్తు చేయవచ్చని, దాని ఆధారంగా బిఎల్వోలు వెరిఫై చేసి ఓట్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్లు మాత్రమే నమోదు చేసుకోవాలని, ఇదివరకే ఓటు కలిగి ఉండి మళ్లీ ఫాం 6 ద్వారా అప్లై చేసుకోవడం సరికాదని సూచించారు. ఇప్పటికే జిల్లాలో ఎలక్ట్రోరల్ రోల్ ను ప్రచురించడం జరిగిందని, సంబంధిత పార్టీల ప్రతినిధులు తమ పార్టీ నుంచి కాంటెస్ట్ చేయబోయే వారి పేర్లు రోల్ లో ఉన్నాయో లేవో ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఎవరికైనా ఎలక్ట్రోల్ రోల్ లో పేరు ఉంటేనే ఓటు వేయడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సి సెక్షన్ సూపరిండెంట్ కిషన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుంచి రాజేంద్రప్రసాద్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి గట్టు యాదవ్, బిజెపి నుంచి కుమారస్వామి, సిపిఎం నుంచి పరమేశ్వర ఆచారి, టిడిపి నుంచి కొత్తగళ్ల శంకర్, బీఎస్పీ నుంచి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## -ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం - పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్

- అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించడం పట్ల నరేందర్ హర్షం
- మందకృష్ణ మాదిగకు అభినందనలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్



రాజేంద్రనగర్, మార్చి 18(నగరనిజం ప్రతినిధి):సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని పీసీసీ ఎస్సీ సెల్ సీనియర్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ పేర్కొన్నారు. అసెంబ్లీ తోపాటు శాసనమండలిలో వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించడం పట్ల నరేందర్ హర్షం వ్యక్తం చేశారు. బిల్లును ఆమోదింప చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఇందుకు మద్దతు ఇచ్చిన వివిధ రాజకీయ పక్షాల నేతలకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. వర్గీకరణ కు అనుకూలంగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం చారిత్రక తీర్పునిచ్చిన నేపథ్యంలో ఆ దిశగా చర్యలు తీసుకుంటామని దేశంలోనే తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని నరేందర్ గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మాదిగల ఆకాంక్షను గౌరవించిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఆయన అభిప్రాయపడ్డారు. వర్గీకరణకు తూతూ మంత్రంగా కాకుండా శాసనసభ వేదికగా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడానికి అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వర్గీకరణ లక్ష్య సాధన కోసం మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం చేయడం చారిత్రక ఘట్టమన్నారు. మరోవైపు వర్గీకరణ సాధన ఉద్యమంలో పలువురు ఉద్యమకారులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వర్గీకరణ లక్ష్యసాధన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరులకు ఆయన జోహార్లు ప్రకటించారు. మరోవైపు వర్గీకరణ లక్షాన్ని సాధించిన మందకృష్ణ మాదిగను జెల్లపల్లి నరేందర్ అభినందించారు. సామాజిక న్యాయం కోసం మూడు దశాబ్దాల పాటు సాగిన ఉద్యమం భారత దేశంలో మరొకటి లేదని నరేందర్ గుర్తు చేశారు. మాదిగల ఆకాంక్షను గౌరవిస్తూ రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు చారిత్రక ఘట్టమన్నారు. మాదిగల మూడు దశాబ్దాల కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జెల్లపల్లి నరేందర్ ధన్యవాదాలు చెప్పారు. అదేవిధంగా అసెంబ్లీతో పాటు శాసనమండలిలో వర్గీకరణ బిల్లుకు మద్దతు ఇచ్చిన వివిధ రాజకీయ పక్షాల నేతలకు సైతం ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

## ఒకే భూమినీ మూడు సార్లు రిజిష్టర్ చేసిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్

- ఒకే రోజు రెండు సార్లు ఇంటి నెంబర్ తో...
- అదే స్థలానికి ఇంకో సారి సర్వే నంబర్ తో
- మున్సిపల్ రికార్డు లో ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ రిజిస్ట్రేషన్
- తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ లో అక్రమాల లీలలు ఆలస్యంగా వెలుగులోకి
- తూప్రాన్ లో సర్వే నంబర్ 97/రు లోని 5 గుంటల భూమిని 12 గుంటలు గా చేసి 3 ఫేక్ డాకుమెంట్లు గా రిజిస్ట్రేషన్ చేసిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ రాజ్ కుమార్.
- ఆందోళన కు దిగిన బాధిత రైతు ..సబ్ రిజిస్ట్రార్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి న్యాయం చేయాలంటున్న బాధిత రైతు బూర్గుల గోవర్ధన్ రెడ్డి
- అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో మాజీ సబ్ రిజిస్ట్రార్ జైలుకు వెళ్లిన ఘటన మరువక ముందే మరో ఘటన...
- అక్రమాలకు అడ్డాగా మారిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ..



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, మార్చి, 18.మెదక్ జిల్లా తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. ఒకే భూమిని మూడుసార్లు అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి మూడు ఫేక్ డాకుమెంట్లు తయారు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తూప్రాన్ బైపాస్ లో సర్వే నంబర్ 97/రు లోని 5 గుంటల భూమిని 12 గుంటలు గా చేసి మూడు ఫేక్ డాకుమెంట్లు గా రిజిస్ట్రేషన్ చేసిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ రాజ్ కుమార్. విషయం తెలుసుకున్న బాధిత రైతు గోవర్ధన్ రెడ్డి ఆందోళన చేశారు. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి న్యాయం చేయాలంటున్న బాధిత రైతు బూర్గుల గోవర్ధన్ రెడ్డి , అక్రమ రిజిస్ట్రేషన్ ల కేసులో తాజాగా మాజీ సబ్ రిజిస్ట్రార్ జైలుకు వెళ్లిన ఘటన మరువక ముందే మరో ఘటన వెలుగు చూడటం గమనార్హం. సబ్ రిజిస్ట్రార్ లో విచ్చలవిడిగా అక్రమాలు జరుగుతున్న జిల్లా సబ్ రిజిస్ట్రార్ పట్టించుకోకపోవడం పై స్థానిక ప్రజలు మండి పడుతున్నారు. తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారుతోంది. వివరాల్లోకి వెళ్ళితే..... మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి రావెల్లి గ్రామానికి చెందిన బూర్గుల వెంకటమ్మ కు పెద్దల అస్థి ద్వార సంక్రమించిన 97 రు సర్వే నంబర్ లో బైపాస్ రోడ్డు విస్తరణలో పోయిన భూమికి రెండు సార్లు నగదు చెక్కుల రూపంలో డబ్బులు పొందారు. మిగిలిన 4 గంటల భూమి ప్రోహిబోషన్ లో ఉంటే కలెక్టర్ ను సంప్రదించి క్లియరెన్స్ పొంది నాలా కన్వర్షన్ చేయించుకొని అట్టి స్థలానికి తూప్రాన్ మున్సిపల్ లో ఎం.అర్.రెడ్డి ధాబ హోటల్ ఏర్పాటు చేసి 3-65/2/బి తో 25%ఇ%13 మరియు 75%ఇ%49 కొలతలతో డోర్ నెంబర్ పొంది 75%ఇ%49 ఒకటి, 77%ఇ%71.4 అధిక కొలతలతో రిజిస్ట్రేషన్ చేశారు. ఇది ఇలా ఉండగా అట్టి 4 గంటల భూమికి 2025 జనవరి 16న డోర్ నెంబర్ 3-65/2/బి తో 610 గజాల స్థలం ను బూర్గుల వెంకటమ్మ తన సొంత కొడుకు బూర్గుల పాపిరెడ్డి పేర డాక్యుమెంట్ నెంబర్ 158/2025 ద్వార గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించింది. కాగా అదే రోజు డోర్ నెంబర్ 3-65/2/బి/పార్ట్ తో 245 గజాల స్థలం ను డాక్యుమెంట్ నెంబర్ 159/2025 తో బూర్గుల ఉపేందర్ రెడ్డి పేర సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించింది. దీనితో ఉన్న భూమి కంటే రెండింతలు స్థలం రిజిస్ట్రేషన్ చేయించింది అనుకుంటే 2025 ఫిబ్రవరి 12వ తేదీన డాక్యుమెంట్ నెంబర్ 560/2025 తో బూర్గుల దేవేందర్ రెడ్డి పేర సర్వే నంబర్ 97రు ఓపెన్ ప్లస్ నాలుగు గంటలు సమామం 484 చదరపు గజాల స్థలం ను గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించింది. దీనితో ఆమె పేర ఉన్న నాలుగు గంటలు ఉంటే దాదాపు 12 గంటలకు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించారు. ఒకే స్థలానికి మూడు సార్లు రిజిస్ట్రేషన్ చేసిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం బాధితులు ఆందోళనకు దిగారు. అక్కడ సబ్ రిజిస్ట్రార్ అందుబాటులో లేక పోవడంతో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ తో ఫోన్ లో జరిగిన విషయం తిలెలియజేసి ఎస్.అర్.ఓ పై శాఖా పరమైన చర్యలు తీసుకొని ఫేక్ డాక్యుమెంట్లు వెంటనే రద్దు చేయాలని పిర్యాదు చేశారు. అంతే గాకుండా ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించిన డాక్యుమెంట్ వ్రైటర్ పై, రిజిస్ట్రేషన్ చేసిన, రిజిస్ట్రేషన్ చేయించుకొన్న అందరినీ కేసులో ముద్దాయిలుగా చేర్చి కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి ఇలాంటి అక్రమాలు మరోసారి జరుగకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కోర్టు కేసు పనిపై ఈ రోజు సెలవులో వెళ్ళడం తో తిరిగి బుధవారం రోజు తిరిగి ఆందోళన చేస్తామని బాధితులు తెలిపారు. బాధిత రైతు బూర్గుల గోవర్ధన్ రెడ్డి తో పాటు బూర్గుల శేఖర్ రెడ్డి, గొల్ల పెంటయ్య యాదవ్, తుమ్మెట శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఆందోళన చేపట్టారు. బూర్గుల గోవర్ధన్ రెడ్డి కి న్యాయం జరిగే వరకు పోరాటం ఉధృతం చేసి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టి సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లుతామని తెలిపారు.

## ఉన్న సమయాన్ని పొదుపుగా వాడుకొని మంచి మార్కులు సాధించాలి:ఎం ఈ ఓ



కొల్లాపూర్ మార్చి 19 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం ) మార్చి 21 నుంచి టెన్త్ ఎగ్జామ్స్ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో బుధవారం రాత్రి 9 గంటలకు స్థానిక బాలుర వసతిగృహం పానగల్ ను మండల విద్యాధికారి బి శ్రీనివాసులు సందర్శించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఈ కొద్ది రోజులు సమయాన్ని వృధా చేయకుండా చక్కగా చదవాలని సూచించడం జరిగింది. అలాగే మంచి మార్కులు సాధించడానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. స్థానిక హోటల్ నుండి టీ తెప్పించి విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాతో పాటుగా వెంకటేష్ పి ఎస్ పాన్ గల్ మరియు ఎంఆర్సి సిబ్బంది మూర్తి మరియు వంశీ కూడా పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఘనంగా వీడ్కోలు



నాగర్ కర్నూలు జిల్లా: నగర నిజం మార్చి 19తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామంలో వీడ్కోలు సమావేశం నిర్వహించిన , ఘనంగా ఆటలు పాటలు డ్యాన్సులతో సన్మానాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా తలకొండ పల్లి,ఎంఈఓ చంప్లా నాయక్ ఈ మాట్లాడుతూ విదార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలి గొప్ప విజయాలను సాధించి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తేవాలని సూచించారు. మరియు విశ్రాంత గజిటేడ్ ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్రావు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకొని ఇదే పాఠశాలలో మొదటి ఉద్యోగం చేసి మరియు పదవి విరమణ కూడా ఇదే పాఠశాలలో చేయడం ఒక మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోతుంది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,జడ్పీ మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,మాజీ ఎంపీటీసీ లు శ్రీనివాస మూర్తి, అంబాజి,మార్కెట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ అజీజ్, బి నర్సింలు,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్,నాయకులు , పి.అశోక్ వి. శేఖర్ రెడ్డి ,పాఠశాల ప్రదానోపాద్యులు నసీం సుల్తాన్,కేశవులు,శేఖర్,ఆదర్శ రావు,పరమేశ్,,కల్పన,చంద్రకళ,ఆసియా, ఉమామహేశ్వర,రిటైడ్ జిహెచ్ఎం శ్యామ్ సుందర్ రావు, హెచ్ఎం అంజయ్య, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంలో 1000 కోట్లు అదనంగా పెంచాలని

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యేలు




హైదరాబాద్ నగర నిజం మార్చి 19 తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు, వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు 6000 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ. మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేసి, అదే విధంగా అగ్రవర్ణాల్లోని పేదలకు సైతం (ఈ డబ్ల్యూఎస్) కోటా కింద అదనంగా 1000 కోట్లు కేటాయించి ఆదుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి గారికి, టీపీసీసీ అధ్యక్షుడి కి వినతి పత్రం అందజేసిన మహబూబ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే. జి. మధుసూదన్ రెడ్డి (జి ఎం ఆర్) , ప్రభుత్వ విప్ శ్రీ. అది శ్రీనివాస్ , నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ. వేముల వీరేశం , షాద్నగర్ ఎమ్మెల్యే శ్రీ. వీర్లపల్లి శంకర్ , నారాయణపేట ఎమ్మెల్యే శ్రీమతి. పర్ణికా రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ. బాలునాయక్ , భువనగిరి ఎమ్మెల్యే శ్రీ. అనిల్ కుమార్ రెడ్డి , వనపర్తి ఎమ్మెల్యే శ్రీ మేఘా రెడ్డి , వరంగల్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి , తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , రామగుండం ఎమ్మెల్యే శ్రీ. రాజ్ ఠాకూర్ , తదితర కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.ఈ సందర్భంగా ఇట్టి విషయం పై ముఖ్యమంత్రి ,సానుకూలంగా స్పందించి, రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో తగిన కేటాయింపులు చేస్తామని తెలియజేశారు.

# మెదక్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పిడిఎస్ రైస్ పై టాస్క్ ఫోర్స్ దాడులు.



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్ :మండల పరిధిలోని టోల్గేట్ వద్ద 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం, లారీ సీజ్ చేయడం జరిగిందని,కల్హేర్ మండలంలో 500 క్వింటాల పిడిఎఫ్ రైస్ తో పాటు రెండు లారీలను సీజ్ చేయడం జరిగిందని, పెద్ద శంకరంపేట పరిధిలోని ఒక ఇంట్లో డంపును సీజ్ చేయడం జరిగిందని 30 కింటల రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందని.తెలంగాణ సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ టీంలో భాగంగా డిఎస్పి వెంకటేశం, సీఐ పందరి, తాసిల్దార్ ప్రభాకర్ తో పాటు పోలీస్ సిబ్బంది సాంబశివరావు , వెంకటేశ్వర్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెరుపు దాడులు నిర్వహించి మూడు చోట్లలో భారీ ఎత్తున పిడిఎస్ రైస్ ను పట్టుకోవడం జరిగిందని కేసులు నమోదు చేయడం జరిగిందని ఉమ్మడి జిల్లా మండల పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్లు, తాసిల్దారులు రెవెన్యూ సిబ్బంది టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులలో పాల్గొనడం జరిగిందని మీడియాతో తెలిపారు.

# దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న శంషాబాద్ కాంగ్రెస్ నేత గడ్డం శేఖర్ యాదవ్

- జన్మదినం సందర్భంగా గానుగాపూర్ లో దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శేఖర్ యాదవ్
- శేఖర్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్



రాజేంద్రనగర్, మార్చి 18(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ కర్ణాటక లోని గానుగాపూర్ వద్ద శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయం సందర్శించిన గడ్డం శేఖర్ యాదవ్.... స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన వైపు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతల తో పాటు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు శేఖర్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా లోని నర్కూడ గ్రామానికి చెందిన శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్రం లోని చారిత్రక ఆలయం గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం....నర్కూడ గ్రామానికి చేరుకొని పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, నర్కూడ మాజీ సర్పంచ్ బీజేపీ సీనియర్ నేత సున్ని గంటి సిద్దులు, గోపాల్, మాజీ ఎంపిటిసి గౌతమి అశోక్ తదితర నేతలు గడ్డం శేఖర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో శేఖర్ యాదవ్ చల్లగా వర్ధిల్లాలని నేతలు ఆకాంక్షించారు. మరోవైపు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆశీర్వదించిన నాయకులు, కార్యకర్తలందరికీ గడ్డం శేఖర్ యాదవ్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు చెప్పారు.

# బీసీలకు 31 వేలకోట్లు కేటాయించాలి

- జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ



హైద్రాబాద్.మార్చ్ 18.2025 – 26 రాష్ట్ర బడ్జెట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 31 వేలకోట్లు కేటాయించాలని జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ శ్రీనివాస రావు కలిసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు అసెంబ్లీలో ఆమోదించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బడ్జెట్ లో బీసీలకు 27 శాతం తగ్గకుండా కేటాయించాలని కోరారు. గత బడ్జెట్ లో బీసీలకు తక్కువ నిధులు కేటాయించిందని, కాగా గత ఏడాది బడ్జెట్ కి సంబంధించిన 11 వేల కోట్లు రాబోయే బడ్జెట్ 20 వేల కోట్లు మొత్తం 31 వేల కోట్లు కేటాయించాలని కోరారు. అన్ని పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఐక్యంగా సాధించుకోవాలన్నారు.

# ఈ నెల 26న..ఛలో రామోజీ ఫిలింసిటీ







- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.యాదయ్య
- నిర్బంధాలను ఎదిరించి ఇండ్ల స్థలాలను సాధిస్తాం
- అధికారులు కూడా భూ కబ్జాదారునికే వత్తాసు
- గుడిసెలు వేసుకున్న పేదలపై కేసులా ?
- కమ్యూనిస్టులకు కేసులు కొత్తేమీ కాదు
- ప్రభుత్వానికి వారం రోజులే గడువు
- లేకుంటే ఇండ్ల స్థలాలకు... గుడిసెలు వేసుకుంటాం

రాయపోల్ గ్రామంలో సన్నాహక సమావేశం

ఇబ్రహీంపట్నం, మార్చి 18 ( నగరనిజం ) : ఈ నెల 26న ఛలో రామోజీ ఫిలిం సిటీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఇండ్ల స్థలాల పట్టాలున్న పేదలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.యాదయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విధించే నిర్బంధాలు ఎదిరించి, రామోజీ యాజమాన్యం ఆక్రమించిన ఇండ స్థలాలను సాధిస్తామన్నారు. రామోజీ ఆక్రమించిన స్థలాలకు విముక్తి కల్పిస్తామన్నారు. అందుకు వారం రోజుల ప్రభుత్వానికి గడువు ఇస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ లో మంగళవారం జరిగిన ఇండ్ల స్థలాల పేదలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిగొండ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో 2007లో అప్పటి ప్రభుత్వం ఇళ్ల స్థలాలను నాగన్ పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాల పేదలకు ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు జారీ చేసిందని తెలిపారు. కానీ ఆ భూముల్లోకి వెళ్లకుండా రామోజీరావు యాజమాన్యం ఇండ్ల స్థలాల పేదలను అడ్డుకుంటుందన్నారు. పేదలు ఇండ్లు నిర్మించుకుంటామంటే అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల కేటాయించి ఇండ్ల స్థానాలను వారికే అప్పజెప్పలని డిమాండ్ చేస్తూ దఫదఫాలుగా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఇబ్రహీంపట్నం తహసిల్దార్లను కలిసి వినతి పత్రాలు అందజేశామన్నారు. రామోజీరావు యాజమాన్యం, సీపీఐ(ఎం) నాయకులు, పేదలతో సంయుక్తంగా చర్చలు జరిపి సమస్య పరిష్కరిస్తామని చెప్పిన మాటను కూడా అధికారులు భేకాతరు చేస్తున్నారని మండిపడ్డారు. అటు ప్రభుత్వం ఇటు అధికారులు, ఎమ్మెల్యే కూడా రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికే వంత పాడుతున్నారన్నారు. కానీ సీపీఐ(ఎం) నాయకులు పోరాటాన్ని అడ్డుకునేందుకు అనేక శక్తులు అడ్డుపడుతున్నాయని విమర్శించారు. ఎన్ని శక్తులు అడ్డుపడిన, ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించిన, కేసులు నమోదు చేసిన పేదల కోసం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని చెప్పారు. ఇప్పటికే ఈ ఇండ్ల స్థలాల పోరాటంలో సీపీఐ(ఎం) నాయకులపై కేసులు నమోదయాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఈ వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపకపోతే ఈనెల 26వ తేదీన సీపీఐ(ఎం) నాయకత్వంతో పాటు పేదలందరూ ఇండ్ల స్థలాల్లోకి వెళ్తామని హెచ్చరించారు.

## రామోజీ యాజమాన్యంపై కేసుకు నమోదు చేయాలి

రామోజీ ఫిలింసిటీ ఆక్రమించిన పేదల ఇండ్ల స్థలాలను వెంటనే విముక్తి కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్ డిమాండ్ చేశారు. పేదల ఇండ్ల స్థలాలను ఆక్రమించిన రామోజీపై కేసులు నమోదు చేయాలని కోరారు. 2007లో ముదిగొండ భూపోరాట అమరుల త్యాగాల ఫలితంగా రంగారెడ్డి జిల్లాల్లో ఇండ్ల స్థలాలను సీపీఐఎం ఆధ్వర్యంలో సాధించిందని చెప్పారు. అప్పటి ప్రభుత్వం ఆ పోరాటానికి తలొగ్గి పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చిందన్నారు. కానీ సర్టిఫికెట్లు ఇచ్చినా.. ఆ స్థలాల్లోకి పోనివ్వడం లేదన్నారు. గత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కూడా రామోజీకే వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. అధికారులు కూడా ఎందుకు రామోజీకి వత్తాసు పలుకుతున్నారని ప్రశ్నించారు. పేదల భూములు కబ్జా చేసిన రామోజిపై ఎందుకు కేసు పెట్టడం లేదని ప్రశ్నించారు. పేదల ఇండ్ల స్థలాల భూములు ప్రభుత్వానికి అవసరం ఉంటే పట్టా భూములను కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే త్వరలోనే సీపీఐఎం ఆధ్వర్యంలో పేదలు ఇండ్ల స్థలాల్లోకి వెళ్తానని హెచ్చరించారు. ఇండ్ల స్థలాల్లోకి వెళ్లకుండా పేదలను అడ్డుకోవాలని చూస్తే జరిగే పరిణామాలకు ప్రభుత్వానిదే భాధ్యతన్నారు.

## ఇంటి స్థలాల పోరాట నూతన కమిటీ ఎన్నిక

ఇండ్ల స్థలాల పోరాట కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా పంది జగన్, కో కన్వీనర్ గా సిహెచ్ బుగ్గరాములు, కమిటీ సభ్యులుగా పెర్క యాదయ్య, అచ్చన రాములు, రాజుల రాణి, పాశం సుమలత, చెర్కురి బాల్ రాజ్, పి.ఎల్లమ్మ, ఓ.క్రిష్ణ, నౌసు సంతోష, పెద్దిగారి యాదయ్య, మేడిబాయి రాములు, సంపంగి బాలమ్మ, బాల్ రాజ్, కసరమోని జంగయ్య, కావలి జ్యోతి, ఈగల మణెమ్మ, కాసుల భారతమ్మ, మునగనూరి సుజాత, కడమంచి సునీత, కట్టా పాండులతో పాటు మరో 15 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ జంగయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు టి.నర్సింహ, మండల కమిటీ సభ్యులు ఏ వెంకటేష్, సిహెచ్ నర్సింహ, ఎం.ఆనంద్, ఎం.నర్సింహ్మ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు విజయ, రాయపోల్ మాజీ ఎంపిటిసి నీరుడు బిక్షపతి, శాఖా కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, యాదయ్య, స్వామి, తింక యాదగిరి, నాయకుల గూడెం అశోక్, తదితరులుపాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీరు, సరఫరా, వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్




మెదక్, 18 మార్చి–2025 సమృద్ధిగా త్రాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు, కలెక్టర్ రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇరిగేషన్ సాగునీరు ద్వారా రైతుల వరి పంట సమృద్ధిగా ఉంది రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీరు, సరఫరా, వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించిసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కలెక్టర్ విస్తృత పర్యటన చేసి తాగునీటి సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేస్తూఈ వేసవి లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి అవసరాలు,ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీటి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామమునకు అవసరమైన మేరా సమృద్ధిగా త్రాగునీటి సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో వరి పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 02 లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంట సమృద్ధిగా సాగునీరు అందినదని జిల్లాలో ఎక్కడా కూడా సాగునీరు కొరత తో పంటలు ఎండిపోవడం జరగలేదని, తెలిపారు. మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు చూసిన అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. సాగునీరు సరఫరా విషయంలో వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది.వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర అన్న అంశాలను క్షేత్రస్థాయిలో. ప్రస్తుత వరి పంట సాగునీరు అందే పరిస్థితి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ దేవేందర్ సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీని రద్దు చేయాల్సిందే..

- ఈ నెల 27, 28 న పాదయాత్ర

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.యాదయ్య



ఇబ్రహీంపట్నం, మార్చి 18 ( నగరనిజం ) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఫార్మ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.యాదయ్య డిమాండ్ చేశారు. ఫార్మాసిటీని వెంటనే రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలోని డిఎస్ఆర్ గార్డెన్ లో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫార్మాసిటీలో భూమి కోల్పోయిన రైతులకు ఉద్యోగంతో పాటు ఎకరాకు 121 గజాలే కాకుండా 800 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ రద్దు చేసేంతవరకు మా పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫార్మాసిటీని వ్యతిరేకిస్తూ ఈ నెల 27 మేడిపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ప్రారంభ సభకి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొననున్నారని తెలిపారు. ఈ పాదయాత్రలో 27న ప్రారంభమై, 28న కలెక్టరేట్లో ముగిస్తామన్నారు. ఈ పాదయాత్ర విజయవంతం కోసం పార్టీశ్రేణులు, కార్యకర్తలు, రైతులు, ఫార్మా భూ రైతులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పెరుమండ్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, జంగయ్య, చందునాయక్, మండల కమిటీ సభ్యులు పెద్దయ్య, జగన్, పి.వెంకటయ్య, తావునాయక్, లాజర్, జంగయ్య, పద్మ, విప్లవ్ కుమార్, బాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 18 ( నగరనిజం ) : మెగా జాబ్ మేళాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో లీడింగ్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా గ్రామపంచాయతీ వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీడింగ్ ఎలక్ట్రానిక్ కంపెనీ డైరెక్టర్ ఉష హాజరై మాట్లాడుతూ... లీడింగ్ ఎలక్ట్రానిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ యొక్క మెగా జాబ్ మేళాను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ యొక్క మెగా జాబ్ మేళాలో 68 దరఖాస్తులు రాగా, 52 మంది స్పాట్ సెలక్షన్ కావడం జరిగిందని తెలిపారు. మిగతా వారికి అతి త్వరలోనే జాబ్ ఇవ్వడం జరుగుతుందని, సెలక్షన్ అయిన వారికి వారం రోజుల్లో పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మెగా జాబ్ మేళాను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మొబైల్ మేనేజర్ భారతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, సీనియర్ నాయకులు జంగయ్య, ఆర్క సురేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# భూ సేకరణను ప్రభుత్వం విరమించుకోవాలి

- మొండిగౌరెల్లి గ్రామ రైతుల డిమాండ్
- లేదంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిక



ఇబ్రహీంపట్నం, మార్చి 18 ( నగరనిజం ) : యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లిలో పారిశ్రామిక పార్కుల పేరుతో చేపట్టే భూ సేకరణను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని మొండిగౌరెల్లి గ్రామ రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం భూ సేకరణను నిలిపివేయాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఆర్డీవో అనంత రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. సాగు చేసుకొని బ్రతుకుతున్న భూములను ప్రభుత్వం తీసుకోవద్దన్నారు. బలవంతంగా భూములను తీసుకునేందుకు ప్రయత్నం చేస్తే మరో లగిచెర్ల ఉద్యమాన్ని చూపెడతామని హెచ్చరించారు. పచ్చని పంటలు పండే భూములను తీసుకుంటామంటే ఊరుకునే ముచ్చటే లేదన్నారు. అవసరమైతే మా ప్రాణాలు పోయినా భూములను మాత్రం ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వం భూములను తీసుకొని మా పొట్టలు కొట్టోద్దని అన్నారు. ఒక్క సెంట్ భూమి కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇచ్చే ముచ్చటే లేదన్నారు. ప్రభుత్వం వెంటనే భూ సేకరణ ప్రక్రియను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను కూడా రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో మర్రి పల్లి అంజయ్య, మేకల యాదగిరి రెడ్డి, తాండ్ర రవీందర్, బండిమీద కృష్ణ, పాండు, బాలరాజ్, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి భారీ విరాళం



ఇబ్రహీంపట్నం, మార్చి 18 ( నగరనిజం ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని కాశీం గుట్టపై నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఇంజాపూర్ కు చెందిన గుర్రం చంద్రశేకర్ రెడ్డి భారీ విరాళాన్ని అందజేశారు. మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు మున్సిపల్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో తాము భాగస్వాములు కావడం అదృష్టం అన్నారు. భవిష్యత్తులో కూడా మరింతగా ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గుర్రం చంద్రశేకర్ రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మేతరి స్వామి, చెక్క మల్లయ్య, అశోక్, బాలనర్సింహ, సుధాకర్, బాబు, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలు, కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య అధికారి వెంకటరమణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి18 నగర నిజం : కూలీలు, కార్మికులు వేసవిలో అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా వైద్య అధికారి వెంకటరమణ తెలిపారు. వేసవి సీజన్ ప్రారంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు జిల్లాలో 38 డిగ్రీలు దాటుతుంది. ప్రజలు ఎండ వేడిని తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురై వాంతులు విరోచనాలతో అస్వస్థకు గురయ్యే అవకాశం ఉంది. ముందస్తు చర్యలు తీసుకోవాలని లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతే ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచించారు. తల శరీరానికి ఎండ తగలకుండా చూసుకోవాలి కూలీలు, కార్మికులు చల్లగా ఉండే సమయాలలోనే పనులు చేయాలి ఉదయం 10 గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లాలి. మంచినీటితోపాటు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓ ఆర్ ఎస్ ద్రవణం తాగాలి. బయటకు వెళ్లినప్పుడు కాటన్ దుస్తులు ధరించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర సేవలు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఆర్ ఎల్, ఎన్ఎస్ఎస్ గ్లూకోస్ బాటిల్ మందుబాటిళ్లు అందుబాటులో ఉన్నాయి. అత్యవసరమైన మాత్రలు నిల్వ ఉన్నాయి. ప్రతి ప్రాథమిక కేంద్రంలో అత్యవసర సేవలు అందుతున్నాయి. అంతేకాకుండా చంగములు , నవపేట్, సిద్ధలూరు , హాట్ స్పాట్ ప్రాంతాలలో మిరప తోటలతో ఇసుక ర్యాంపుల వద్ద పనిచేసే కూలీలకు తొందరగా అవడం దెబ్బ తగిలే అవకాశం ఉన్నందున వీరికి ప్రతిరోజు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలో అందుబాటులో ఉంటారు. వారానికి రెండుసార్లు మెడికల్ ఆఫీసర్లు వచ్చి పరిశీలించే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు వెంకటరమణ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండ దెబ్బ తగిలిన వ్యక్తులకు హాని కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

- **చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి**

వేసవిలో చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వెంకటరమణ తెలిపారు. చికెన్ ఫాక్స్ మిజిల్స్ వ్యాధులు వస్తుంటాయని ఆయన తెలిపారు. వారు ఎండలో ఎక్కువగా ఆటలు ఆడకుండా బయట తిరకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

- **వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశాం**

జిల్లాల వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని వైద్యాధికారి తెలిపారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ, ప్రజల్లో, కూలీలు, కార్మికులు, విద్యార్థులలో అవగాహన తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. ప్రచార కరపత్రాలు పంపిణీ చేశాం. సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్ల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

NN
NEWS
నగరనిజం

NN NEWS
నగర నిజం